తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల

వనపర్తి | నారాయణపేట

నాగర్ కర్నూల్

శుక్రవారం

08 ఆగస్టు 2025

పేజీలు : 10





### కూరగాయల సంతలో

## కనీస సౌకర్యాలు కరువు

- వీధి దీపాలు వెలుగక వ్యాపారులు, కొనుగోలు దారుల పాట్లు
- వారం వారం పన్నులు వసూలు చేస్తున్న సౌకర్యాలు కరువు





**న్యాల్ కల్, ఆగస్టు 07, (జనం సాక్షి) :** వ్యాపారులు, చిరు వ్యాపారులు, రైతులు పండించిన పలు ఆకుకూరలు, కూరగాయలను నేరుగా విక్రయించేందుకు ఏర్పాటు చేసిన కూరగాయల సంత (తైబజార్)లో కనీస సౌకర్యాలు కానరాక రైతులు, వ్యాపారులు, చిరు వ్యాపారులు తీవ్ర అసౌకర్యాలకు గురవుతున్నారు. జహీరాబాద్ గ్రామీణ పరిధిలోని న్యాల్ కల్, హద్దునూర్, గంగువార్ కూడలి, రాయికోడ్ చౌరస్తా ప్రదేశాల్లో ప్రతి వారం వారం కూరగాయల సంత కొనసాగుతోంది. ప్రధానంగా మంగళవారం న గంగువార్ కూడలి వద్ద జరిగే కూరగాయల సంతకు సమీప గ్రామ రైతులతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన వ్యాపారులు, చిరు వ్యాపారులు సంతకు వచ్చి విక్రయిస్తుంటారు. జహీరాబాద్ గ్రామీణ ప్రాంతాల లోనే గంగువార్ కూడలి వద్ద వందల సంఖ్యలో వ్యాపారులు, కొనుగోలు దారులు వచ్చి క్రయ విక్రయాలు కొనసాగిస్తుంటారు. ప్రతి మంగళవారం మధ్యాహ్నం నుండి రాత్రి 10 గంటల వరకు తైబజార్ కొనసాగుతోంది.

**కొనుగోలుదారులకు అసౌకర్యం**

గంగువార్ గ్రామ పంచాయతీ పర్యవేక్షణలో కొనసాగే తైబజార్‌లో కనీస సౌకర్యాలు ఏర్పాటు లేని కారణంగా చిరు వ్యాపారులు, రైతులు, కొనుగోలు దారులు ఒకింత అసౌకర్యానికి గురవుతున్నారు. సంతలో ఉన్న విద్యుత్ స్తంభాలకు వీధి దీపాలు వెలగక పోవడంతో అంధకారం నెలకొంది. పదుల సంఖ్యలో వ్యాపారులు, రైతులు బ్యాటరీల విద్యుత్ వెలుగుల మధ్య క్రయ విక్రయాలు కొనసాగుతున్నాయి. సంతకు దాదాపు ప్రతి మంగళవారం 120 నుంచి రూ. 150 వరకు వ్యాపారులు, రైతులు విక్ర యించేందుకు వస్తుంటారు. చిన్నపాటి వర్షం కురిసిన రోడ్డుపై వర్షపు నీరు చేరడంతో అవస్థలు పడాల్సిన పరిస్థితి నెలకొంది.

మిగతా 2లో..

## జడ్చర్లలో భారీ వర్షం..



మిగతా10లో



**పిహెచ్‌సిలో జిల్లా కలెక్టర్ తనిఖీలు**

**చిన్న శంకరంపేట ఆగస్ట్ 07 (జనం సాక్షి)** చిన్న శంకరంపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్ర ంలోని రికార్డ్స్‌ను పరిశీలించారు. మందుల స్టోర్ రూమ్ను దావఖానలో ఉన్న రోగులను పరామర్శించి వివిధ సమస్యల గురించి డాక్టర్ సాయి సింధును అడిగి తెలుసుకున్నారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి

**ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**చిన్నశంకరంపేట ఆగస్టు 07(జనం సాక్షి)**

చిన్నశంకరంపేట మండలానికి 840 రేషన్ కార్డులు మంజూరయ్యాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. చిన్నశంకరంపేట రైతు వేదికలలలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహితో కలిసి కొత్త రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడంతోపాటు అరులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులను, మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి ద్వారా వ్యాపారాలు వంటి సంక్షేమ పథకాలు మంజూరు చేసిందని నిరుపేదలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ, గత ప్రభుత్వ హాయంలో ఒక్క రేషన్ కార్డు అయిన ఇవ్వలేదని, డబల్ బెడ్ రూమ్లు ఇవ్వలేదని 18 నెలల్లో గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం చేను అన్నారు. గత ముఖ్యమంత్రి మెదక్ జిల్లా ఎడపాయల దేవస్థానానికి సిఎస్ఐ చర్చికి రాలేదని తమ ప్రభుత్వం హాయంలో ఎడపాయల దేవస్థానానికి సిఎస్ఐ చర్చికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చి అభివృద్ధికి నిధులు ఇచ్చాడని తెలిపాడు. ఇంకా కొంత మంది రేషన్ కార్డు లేని వారు ఉన్నారని వారు తెల్ల కాగితంపై దరఖాస్తు చేసుకుంటే వారికి రేషన్ కార్డులు అందే విధంగా చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ే ంషన్ కార్డు ప్రతి కుటుంబానికి ఒక ప్రామాణికమని ప్రతి ఒక్కరూ రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ రమాదేవి, జిల్లా సివిల్ సప్లై అధికారి, తాసిల్దార్ మాలతి, డిప్యూటీ తహసిల్దార్ ప్రభుదాస్, ఆర్ ఐ. రాజు మండల పార్టీ అధ్యక్షుడు సాన సత్యనారాయణ మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్, నాయకులు ఆవుల గోపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ రాజిరెడ్డి నాయకులు పాల్గొన్నారు.

## చేనేత ఉత్పత్తులను ఆదరించాలి : కలెక్టర్ పట్నాయక్



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన నారాయణపేట చేనేత ఉత్పత్తులను ఆదరించాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నయక్ తెలిపారు. గురువారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో చేనేత జాళి శాఖా ఆధ్వర్యంలో చేనేత కార్మికులు చేనేత సహకార సంఘాల అధ్యక్షులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నారాయణ పేట చేనేత చీరలకు ప్రపం చంలో ఎంతో ప్రసిద్ధి చెందా యని తెలిపారు. చేనేత రంగాన్ని ఆదరించడానికి ప్రభుత్వం పూనుకున్నదని ప్రతి మగ్గాన్ని జియో ట్యాగ్ చేయించాలన్నారు. చేనేత రంగం ద్వారా అనేకమంది ఉపాధి పొందుతున్నారని వారికి ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. జిల్లాలో చేనేత కార్మికుల స్థితిగతులు మగ్గాలు వారి సమస్యలపై ప్రత్యేక అధికారిని నియమించి వాటి పరిష్కారానికి త్వరలో కృషి చేస్తానని కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న చేనేత కార్మికుల సమస్యలపై ప్రిన్సిపల్ సెక్రెటరీ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానన్నారు. హౌసింగ్ స్కీమ్ ద్వారా వారి ఇళ్లకు సంబంధించిన సమస్యను పరిష్కరిస్తామన్నారు. జిల్లా నుండి ఇద్దరు చేనేత కార్మికులకు రాష్ట్రస్థాయిలో కోటకొండ చిన్న జట్రం కార్మికులకు ఎంపికైనందున శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో రామచందర్ మాట్లాడుతూ చేనేత ఉత్పత్తులను ఆదరించి వాటికి మంచి పేరు



## గాంధీ విగ్రహం ముందు నేత కార్మికుల నిరసన

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
చేనేత జాతీయ దినోత్సవం రోజు గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలో డిమాండ్ పరిష్కరించాలని కోరుతూ చేనేత కార్మికులు గాంధీనగర్‌లోని గాంధీ విగ్రహం ముందు నిరసన తెలిపారు. అలాగే చేనేత కార్మికుల చేనేత సంబరాల దగ్గర నినాదాలతో మాకు చేనేత సొసైటీలో సభ్యత్వం కల్పించాలని, గాంధీనగర్ ఇండ్లను రిజిస్ట్రే షన్ చేసి ఇవ్వాలని ఆందోళన చేపట్టారు. అంతకు ముందు పట్టణంలో గాంధీనగర్ చేనేత కార్మికులు, చేనేత కార్మిక సంఘం నాయకులు, సిపిఐఎంఎల్ మాస్ లైన్ నాయకులు, టౌన్ లో ర్యాలీ నిర్వహించారు.

## ఉపన్యాస పోటీల్లో విద్యార్థినికి ప్రథమ బహుమతి



**- విద్యార్థినిని అభినందించిన జిల్లా కలెక్టర్**

**రేవల్లి, ఆగస్టు 07 (జనంసాక్షి) :** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయిలో నిర్వహించిన ఉపన్యాస పోటీలో ప్రథమ బహుమతి పొందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలికపాడు విద్యార్థిని నవ్యను అభినందించి, మెమెంటో, ప్రశంసా పత్రాన్ని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, అడిషనల్ కలెక్టర్ శ్రీ యాదయ్య విద్యార్థిని కి అందజేశారు. ఈ సందర్భంగా నవ్య ఇచ్చిన స్పీచ్ విని విద్యార్థులందరూ కూడా ఈ విధంగా చక్కగా మాట్లాడాలని మిగతా విద్యార్థులు అందరూ కూడా ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఈశ్వరా చారి, సాంఘీక శాస్త్రం ఉపాధ్యాయుడు శ్రీ స్వామిని అభినందించారు.

## బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి

**చిన్న శంకరంపేట ఆగస్టు 07 (జనం సాక్షి)**
చిన్న శంకరంపేట మండలంలోని కొరివి పల్లి జంగారాయి చిన్న శంకరంపేట గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పర్యటించారు. గురువారం కొరిపల్లి గ్రామానికి చెందిన ఎస్సీ ఎస్టీ జిల్లా అధ్యక్షులు రామచంద్రం అనారోగ్యానికి గురికాగా ఆయనను పరామర్శించారు. అలాగే చిన్న శంకరంపేటలో చిన్న రమేష్ గౌడ్, జంగరాయిలో మాజీ సర్పంచ్ గడ్డం నెల్లూరు ను పరామర్శించారు. ఆ కుటుంబాలలో ధైర్యం నింపారు. ఎల్లవేళలా మీకు అండగా ఉంటానని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సాన సత్యనారాయణ, మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, ఆవుల గోపాల్ రెడ్డి, పుల్లారావు, యాదవరావు, గడిల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



# మళ్ళీ గెలుస్తా... పేటకు సాగునీరు అందిస్తా

**నిర్వాసితులకు అండగా బిఆర్ఎస్**
**రైతుల పాదయాత్రను ప్రారంభించిన ఎస్ఆర్ రెడ్డి**

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
నారాయణపేట ఎమ్మెల్యేగా మళ్ళీ నేనే గెలుస్తానని నారాయణపేట ప్రాంత రైతులకు సాగునీరు అందిస్తానని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎస్.రాజేందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం దామరీగిద్ద మండలం కానుకుర్తి భూ నిర్వాసిత రైతుల ఆందోళనకు ఆయన మద్దతు ప్రకటించారు. న్యాయమైన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రైతులు కానుకుర్తీ నుంచి నారాయణపేటకు పాద యాత్ర చేపట్టారు. పాదయాత్రను జెండా ఊపిఎస్ఆర్ రెడ్డి ప్రారంబించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మళ్లీ ఎమ్మెల్యేగా గెలుస్తానని నారాయణపేట కొడంగల్ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందిస్తానని అన్నారు. ఈ ప్రాజెక్టుకు రైతులు వ్యతిరేకం కాదని వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రైతులకు బిఆర్ఎస్ అండగా నిలబడుతుందని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా రైతులకు అన్ని పార్టీలు అండగా నిలువాలని కోరారు. ఒక్క కాన్ కుర్తీ గ్రామంలోనే రైతులు ఈ ప్రాజెక్టు కోసం 720 ఎకరాల భూమి కోల్పోతున్నారని అన్నారు. కానీ ఈ గ్రామంలో



ఎన్ని ఎకరాలకు సాగునీరు అందిస్తారో డిపిఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. భూ నిర్వాసి తులను భయభ్రాంతులకు గురి చేస్తే బిఆర్ఎస్ చూస్తు ఊరకొాదని స్పష్టం చేశారు. భూమి కోల్పోతున్న రైతులకు ఎకరాకు 30 లక్షల పరిహారం, పునరావాసం తోపాటు ప్రభుత్వ పతకాలను వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. భూములు కోల్పోతున్న రైతుల బాధలను ప్రభుత్వం గురించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపిపి అమ్మకోళ్ళ శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బ సిరెడ్డి,ే క.భీమయ్య గౌడ్ ,కిషన్ రావు,రాములు, సుభాష్, తిప్పన్న,దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలలు సందర్శించిన ఎంఈఓ

**చిలప్ చేడ్, 07 ఆగస్టు జనంసాక్షి :**
మండల విద్యాధికారి బి. విట్టల్ మండలంలోని పలు ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్శనలో ఎంపీపీఎస్ గౌతాపూర్, ఎంపీపీ ఎస్ మల్లక్క చెరువు తండా పాఠశాలలు ముఖ్యంగా పేర్కొనదగినవిగా నిలిచాయి. ఈ పర్యటన సందర్భంగా 1 నుండి 5వ తరగతుల వరకు తరగతులలో శిక్షణా కార్యక్రమాలు, విద్యార్థుల పనితీరు, వర్క్బుక్లను పరిశీలించడం, పాఠ్య ప్రణాళికల అమలు వంటి అంశాలను గమనించారు. విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు ఎఫ్ఎల్ఎన్ ఎంతో ప్రాధాన్యత కలిగినవని ఈ సందర్భంగా బి.విట్టల్ వివరించారు. ప్రాథమిక స్థాయిలో పిల్లలలో గుణకారము, భాగాకారము వంటి గణితానికి సంబంధించిన మౌలిక నైపుణ్యాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఇది గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ దృష్టికి అనుగుణంగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ సందర్శనలో సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పాటు,సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్ ప్రతినిధి శ్రీ ఆదిత్య పాల్గొన్నారు. వారు కూడా పిల్లల శిక్షణా ప్రమాణాల్లో మెరుగుల కు గుర్తింపు ఇచ్చి, ఉపాధ్యాయుల కృషిని అభినందించారు.

## వరికి యూరియా విడతలవారీగా వాడాలి : ఏవో

**చిలప్ చేడ్,07ఆగస్టు జనంసాక్షి :**
వరి పంటకు యూరియా విడతలవారీగా వాడాలని ఏవో రాజశేఖర్ గౌడ్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ రైతులు నియమిత సిఫార్సు మేరకే ఎరువులు వాడాలన్నారు. మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్, ఏఈఓ కృష్ణవేణి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కూరగాయల సంతలో కనీస సౌకర్యాలు కరువు

**వ్యాపారుల వద్ద నుండి**
**రూ:30 నుంచి రూ.50 వసూళ్లు**

జిల్లా, మండల పంచాయతీ రాజ్ ఉన్నత అధికారుల ఆదేశం మేరకు ప్రతి ఏటా ఒక సంవత్సరం మేరకు తైబజార్ కోసం వేలం పాట వేసి నిర్వహణ కొనసాగిస్తుంటారు. ఈ ఏడాది మార్చ్ నెలలో నిర్వహించిన వేలం పాటలో గంగువార్ గ్రామానికి చెందిన ఓ మహిళ తైబజార్‌ను రూ:77500 దక్కించుకుంది. ప్రతి వ్యాపారి నుండి ప్రతి మంగళవారంన రూ:30 నుంచి రూ.50 వసూళ్లు చేస్తుంటారు. తైబజార్ నిబంధనల ప్రకారం వేలం పాటలో రూ:77500లో 50 శాతం (37000) మేర గ్రామ పంచాయతీకి చెల్లించాలి. మిగిలిన రూ: పది విడుతలుగా చెల్లించాలి. వేలం పాట జరిగి నాలుగు నెలలు గడిచిన ఇంతవరకు గ్రామ పంచాయతీకి చెల్లించాల్సిన 50 శాతం (రూ:37000) వేలు చెల్లించ లేకపోయి నప్పటికీని ప్రతి వారం వారం వ్యాపారుల నుండి మాత్రం రూ:30 నుంచి రూ.50 చొప్పున వసూలు చేయడం కొనసాగుతోంది. సంతలో వీధి దీపాలను ఏర్పాటు చేయాలని, వర్షపు నీరు రోడ్డుపై చేరకుండా గ్రామపంచాయతీ అధికారులు దృష్టి సారించాలని వ్యాపారులు, రైతులు కోరుతున్నారు.

**సంతలో సౌకర్యాలను సమకూరుస్తాం**
**- ఎంపీఓ సౌజన్య**

గంగువార్ ప్రధాన కూడలి వద్ద ప్రతి మంగళవారం జరిగే కూరగాయల సంత (తైబజార్)లో వ్యాపారులు, రైతులు, వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేస్తాం. గ్రామ పంచాయతీ అధికారితో పరిశీలించి వీధి దీపాలను ఏర్పాటు చేస్తాం. రోడ్డుపై వరద నీరు చేరకుండా చర్యలు తీసుకుంటాం. మరింత మెరుగ్గా పారిశుద్ధ్యన్ని మెరుగు పరుస్తాం.

## మాజీ ఎమ్మెల్యే.ఎస్ ఆర్ రెడ్డి పగటి కలలు

**కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండి.సలీం**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మళ్ళీ గెలుస్తానని పగటి కలలు కంటున్నారని, కేవలం వారిలో ఉన్న అహంకారం వల్లనే గత ఎన్నికల్లో ప్రజలు ఓడించిన మాజీ ఎమ్మెల్యేకు ఇంకా బుద్ధి రాలేదని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి.సలీం గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు. గత పదేళ్లు ప్రజలు అధికారం ఇస్తే ఈ ప్రాంతానికి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా ఎందుకు సాగు నీరు ఇవ్వలేదని ప్రశ్నించారు. మళ్లీ ఓట్లు వేసి గెలిపిస్తే పాలమూరు రంగారెడ్డి ద్వారా సాగునీరు తెస్తానని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా కర్వేనా రిజర్వాయర్ నుండి నారాయణపేటకు సాగునీరు ఇస్తామంటూ ఎన్నికల్లో బుటకపు హామీలు ఇచ్చి తొడలు కొట్టి ప్రజల చేతిలో ఓడిపోయిన మీలో మార్పు రాకపోవడం శోచనీయమన్నారు. కాలువలు తోవ్వకుండా ఉగాదికి నీళ్లు ఇస్తానని గతంలో చెప్పిన మాజీ ఎమ్మెల్యే నేడు కానుకుర్తి గ్రామంలో మళ్ళీ అవే మాటలు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం.పర్ణిక రెడ్డి గెలిచినా ఏడాది పాలనలోనే పేట కొడంగల్ ఎత్తిపోతల



పథకంను సాధించి, నిధులు మంజూరు చేయించడమే కాకుండా పనులు ప్రారంభం కావడంతో రాజకీయంగా తనకు శాశ్వత విశ్రాంతి దొరుకుతుందని భావించి బయపడిన మాజీ ఎమ్మెల్యే ఈ ప్రాజెక్టు పై అబద్దాలు ప్రచారం చేస్తూ రైతులను రెచ్చగొట్టి ఈ ప్రాంతానికి సాగునీరు రాకుండా చేయాలనే ఉద్దేశంతో కుట్రలు చేస్తున్నారు ఆరోపించారు. గతంలో టిడిపి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ ప్రాజెక్టును సమర్ధించి నేడు ఈ ప్రాజెక్టును అడ్డుకోవడం దుర్మార్గపు చర్య అన్నారు. ఈ ప్రాంత రైతులు బాగుపడడం మాజీ ఎమ్మెల్యేకు ఎంత మాత్రం ఇష్టం లేదని మీ కుటిల రాజకీయాలను వచ్చే ఎన్నికల్లో ప్రజలు తిప్పి కొట్టి మళ్ళీ మాజీ ఎమ్మెల్యే ను ఓడించడం ఖాయం అన్నారు.

# రైతుల చెక్కులు అందజేసిన అధికారులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో బాగంగా భూములు కోల్పోతున్న నారాయణపేట మండలం సింగారం, పెరపళ్ల గ్రామ రైతులు స్వచ్ఛందంగా ముందుకు రాగా అధికారులు గురువారం పరిహారం చెక్కులు అందజేశారు. రైతులు వారి భూములను ప్రభుత్వానికి అప్పజెప్పి చెక్కులను తీసుకోవడం జరిగింది. ఆర్డీవో రాంచందర్ సింగారం గ్రామానికి చెందిన 11 మంది రైతులకు 19 లక్షల 73 వేల 600 రూపాయలు విలువ చేసే చెక్కులు, పెరపళ్ల గ్రామానికి చెందిన 18 మంది రైతులకు 63 లక్షల 63 వేల 610 రూపాయలు విలువ చేసే చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల ఈ ప్రాంత రైతుల కళ అయిన ఈ ప్రాజెక్ట్ కింద మా భూములు కోల్పోయినా కూడా వేల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందనీ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మా భూములు ప్రభుత్వానికి అప్పజెప్పడం జరిగిందని అలాగే ఇంత త్వరగా చెక్కులు ఇప్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణిక రెడ్డికి నియోజకవర్గ ఇంచార్జి కుంభం శివ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ పేట తహశీల్దార్ అనంత కృష్ణ ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు చిట్టెం మాధవ రెడ్డి, ఎమ్మెల్యే తరపున ప్రాజెక్టు ప్రతినిధి సతీష్ గౌడ్, నాయకులు శంకర్, వెంకటప్ప, జైపాల్ రెడ్డి, కాలప్ప, శ్రీనివాస్ రెడ్డి, మోహన్ లాల్, ఇరు గ్రామాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో ఆర్థిక సంఘం నిధులు గోవిందా

**- బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**



రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిం చని కారణంగా 15వ ఆర్థిక సంఘం నిధులు రాకుండా వృదా అయ్యాయని నారాయణపేట జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఇక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయితీ ఎన్నికలు నిర్వహిస్తే ఒడిపోతా మన్న భయంతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వాయిదా వెస్తువ్వస్తున్నారని అన్నారు. పంచాయితీ పాలక వర్గం పాలన ముగిసి ఏడాదిన్నర కాలం గడిచినా ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీ ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. పంచాయితీ ఎన్నికలు నిర్వహించని కారణంగా కేంద్రం నుంచి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 15 వందల కోట్ల నిధులు గండి పడిందని విమర్శించారు.దాంతో గ్రామాల్లో పంచాయితీలు దుర్బర పరిస్థితులను ఎదుర్కొంటున్నాయనీ అన్నారు. సమస్యలు తీరక ప్రజలు సతమతం అవుతున్నారనీ అన్నా రు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికార దాహంతో ఎన్నికలు నిర్వహించకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న దని అన్నారు. ఇలాంటి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికలు ఏ ప్పుడు నిర్వహించిన తగిన బుద్ది చెప్పాలని అన్నారు.

## నులిపురుగుల నిర్మూలన దినాన్ని విజయవంతంగా నిర్వహించాలి

**- కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ బాదావత్ సంతోష్**



**నాగర్ కర్నూల్ ఆర్సీ, ఆగస్టు 7(జనంసాక్షి):**
నాగర్ కర్నూల్ జిల్లాలో ఆగస్టు 11న, 15వ రౌండ్ జాతీయ నులిపురుగుల నిర్మూలన దినాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జిల్లా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులకు డిస్టిక్ టాస్క్ ఫోర్స్ సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నులిపురుగుల సంక్రమణ వల్ల విద్యార్థుల్లో పోషకాహార లోపం, రక్తహీనత, శారీరిక మరియు మానసిక ఎదుగుదలలో లోపాలు, తరచుగా అనారోగ్యానికి గురి కావడం వల్ల వారు తరచుగా గైర్హాజరు కావడం, చదువుపై దుష్ప్రభావం చూపుతోందని, కావున జాతీయ నులిపురుగుల నిర్మూలన దిన కార్యచరణ ప్రణాళిక పటిష్టంగా అమలు చేయాలని జిల్లా అధికారులకు ఆదేశాలు అందజేశారు. ఆగస్టు 11న 1- 19 వయస్సు 2,03,259 పిల్లలకు ఆల్బెండజోల్ 400 ఎంజి మాత్రలు వేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని 1191 అంగన్వాడీ కేంద్రాలలో, 1147 ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రవేట్ పాఠశాలలు, కళాశాలలో నిర్వహించనున్నారు. ఆల్బెండజోల్ మాత్రల వలన ఎటువంటి దుష్ప్రభావాలు కలుగవని, విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవికుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి రాజేశ్వరి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## చేనేత ఉత్పత్తులను ఆదరించాలి

**- కలెక్టర్ పట్నాయక్**

తీసుకురావాలన్నారు. ప్రతి ఒక్కరూ చేనేతను ధరించి కార్మికులకు అండగా నిలవాలని తెలిపారు. చేనేత సొసైటీ కోటకొండ అధ్యక్షులు పగుడాకుల శ్రీనివాస్ మాట్లాడుతూ చేనేత కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ఎనిమిది వేల పెన్షన్ ఇస్తుంద ని తెలిపారు.1961 నుండి గాంధీనగర్ సహకార కేంద్రం నడుస్తున్నదని తెలిపారు. ప్రతి మగ్గాన్ని జియో ట్యాగ్ చేయాలా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా చేనేత పొదుపు చేనేత భరోసా క్రింద రూ .25, 03, 200 లక్షల చెక్కును కలెక్టర్ అందజేశారు. అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు గడప జ్ఞానదేవ్ సిల్క్ సంఘం అధ్యక్షుడు రమేష్ కళ్యాణి, విజయ్ కుమార్, డి బాబు ఏ.డి. హ్యాండ్లూమ్స్, తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల రెవెన్యూ డివిజన్ అంశాన్ని విద్యార్థి లోకానికి తెలియజేస్తాం

**- జేఏసీ చైర్మన్ డాక్టర్ ఆర్. పరమేశ్వర్**



**చేర్యాల (జనంసాక్షి) ఆగష్టు 07 :**
చేర్యాల రెవెన్యూ డివిజన్ అంశాన్ని నేటి తరం విద్యార్థి లోకానికి వివరించి ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ అన్నారు. గురువారం చేర్యాల మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థలను కలిసి విజ్ఞాపన పత్రాన్ని అందజేసి బందుకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేర్యాల ప్రాంత ఔన్నత్యాన్ని, భౌగోళిక రాజకీయ పరిస్థితులను రాబోయే తరాలకు స్ఫూర్తిని అందించడమే లక్ష్యంగా, రెవెన్యూ డివిజన్ ఏర్పాటు ఆవశ్యకతను విద్యార్థులతో పాటు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తూ రెవెన్యూ డివిజన్ సాధనే లక్ష్యంగా జేఏసీ మరింత ముందుకు వెళు ందని తెలిపారు. 12వ తేదీన జరిగే ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల బంద్ కు అందరూ సహకరించి రెవెన్యూ డివిజన్ ఉద్యమానికి ఊపిరి అందించాలని విజ్ఞప్తి చేశారు. జేఏసీ నాయకులు అందె అశోక్, అందె బీరయ్య, పోలోజు వేంకటాద్రి, గడిపె బాలనర్సయ్య, ఈరి భూమయ్య, కత్తుల భాస్కర్ రెడ్డి, నంగి కనకయ్య, పోషబోయిన పరమశేఖర్, గూడెపు సుదర్శన్, కదుదూరి పుల్లారెడ్డి, గుస్క రాందాసు, శనిగరం శ్రీనివాస్, పోనుగోటి శ్రీనివాసరెడ్డి, సత్తాల మహేష్, శెట్టె శ్రీకాంత్, దాసరి హరిబాబు నంగి సత్తయ్య, కర్రే నర్సిరెడ్డి, పుల్ల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నీలి నాలుక వ్యాధి పట్ల అప్రమత్తం : జిల్లా పశు వైద్యాధికారి

**మల్దకల్ ఆగస్టు7(జనంసాక్షి)**
మండలంలో గొర్రెలు,మేకలకు నీలి నాలుక వ్యాధి బ్లూ టంగ్ నివారణటీకాల కార్యక్రమం గురువారం మల్దకల్ మండలం అమరవాయి గ్రామంలో ఉచిత నీలి నాలుక వ్యాధి నివారణ టీకాల వేశారు. జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ పి వెంకటేశ్వర్లు ఆకస్మిక తనిఖీ చేశారు.జి ల్లా పశు వైద్య అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ వ్యాధి పట్ల అప్రమత్తమై నివారణ చర్యలు చేపడితే గొర్రెలను ప్రాణ నష్టం నుంచి కాపాడుకోవచ్చని అన్నారు. 1200 గొర్రెలు, 50 మేకలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి వైద్యాధికారిని డాక్టర్ ఉష,జూనియర్ అసిస్టెంట్ భీమయ్య,పశు వైద్య సిబ్బంది పశుఘన సహాయకులు గోవర్ధన్, సిబ్బంది మధు,గోపాల్ మిత్ర ఆంజనేయులుతదితరులు పాల్గొన్నారు.




## తల్లిపాలే బిడ్డకు అమృతం



**నారాయణపేట ఆగస్టు 07(జనం సాక్షి):**
తల్లి పాలె బిడ్డకు అమృతంతో సమానమని తల్లిపాలు పిల్లల మేధస్సు మెరుగు పరుస్తుందని తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వలన గర్భ సంచి క్యాన్సర్ తోపాటు అండశాయ క్యాన్సర్ రాకుండా దోహదపడుతుందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి స్త్రీ వైద్య నిపుణురాలు గీత విశ్వనాథ్ అన్నారు. ప్రపంచతల్లి పాల వారోత్సవాలసందర్భంగా మండలంలోని గడ్డమిది అప్పంపల్లి గ్రామంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు తల్లిపాలపై అవగహన కల్పించి పండ్లు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో వైద్యులు ఆదిత్య గౌడ్ అక్షత రాకేష్ మహేంద్రవర్మ ఘగన్ చందన తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి బిజెపి గడపగడపకు బూత్ అధ్యక్షుడు

**తూప్రాన్ ఆగస్టు 7 (జనం సాక్షి):**
అమలు కానీ హామీలే నుంచి గజ్జనిక్కి గట్టి బుద్ధి చెప్పాలని కోరుతూ బిజెపి ఆధ్వర్యంలో ఇంటింటికి బీజేపీ ప్రతి గడపగడపకు బిజెపి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సర్పంచ్ మాజీ ఉపాధ్యక్షులు బిజెపి జిల్లా నత్తి మల్లేష్ ముదిరాజ్ తెలిపారు బిజెపి మహాసంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన "ఇంటింటికి బిజెపి – ప్రతి గడపకు బూత్ అధ్యక్షుడు"అనే కార్యక్రమంలో ఈ రోజు మనోహరాబాద్ మండల్ కాళ్లకల్ గ్రామంలో పలు బూత్ లో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అమలు కాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఇంటింటికి ఓటరు ప్రతి ఓటర్ వివరిస్తామని అచ్చే ఎన్నికలలో బిజెపి మద్దతు ఇవ్వాలని కోరుతూన్నామని అన్నారు. ప్రజలకు వివరిస్తూ అదేక్రమంలో కేంద్రము లోని మోదీ సర్కారు చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమాలు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



## చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధించి తీరుతాం

**- బంద్‌కు సహకరించాలని కోరుతూ కొమురవెల్లిలో జేఏసీ ప్రచారం**



**కొమురవెల్లి( జనం సాక్షి)**
చేర్యాలను రెవెన్యూ విజన్ ఏర్పాటు కోసం పోరాడి సాధించి తీరుతామని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. గురువారం కొమురవెల్లి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను కలిసి ఈనెల 12న జరిగే బంద్ కు సంబంధించిన విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూల్మిట్ట మండలాలను కలిపి రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని అనేక సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం నిర్వహిస్తుంటే నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాంతం పట్ల చిన్నచూపు చూస్తుందని మండిపడ్డారు. ఎంతో ఘనమైన చరిత్ర కలిగిన ప్రాంతాన్ని మూడు ముక్కలు చేసి ప్రజలను ఇబ్బందుల పాలు చేశారని విమర్శించారు. చేర్యాల తన అస్తిత్వం కోసం పోరాడాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు చేర్యాల రెవెన్యూ డివిజన్ ను ప్రకటిస్తామని ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చి ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడాలన్నారు. లేదంటే ఈ ప్రాంత ద్రోహులుగా మిగిలిపోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు బూరుగు సత్తయ్య గౌడ్, లింగంపల్లి సురేష్, మల్లం అంజయ్య, తిరుపతి, మల్లేశం, రాజు తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల డివిజన్ సాధించేవరకు ఉద్యమం ఆగదు

**- జేఏసీ నేతలు బాల నర్సయ్య, నర్సింహా చారి**



**చేర్యాల/ధూల్మిట్ట (జనంసాక్షి) ఆగష్టు 07 :**
చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించేంతవరకు ఉద్యమాన్ని ఆపేది లేదని చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ నాయకులు గడిపే బాల నరసయ్య, వలబోజు నరసింహాచారి అన్నారు. విద్యాసంస్థల బందుకు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు సహకరించాలని కోరుతూ దూలిమిట్ట మండలంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల వద్దకు వెళ్లి విజ్ఞాపన పత్రాలను అందజేశారు. చేర్యాల ప్రాంత ప్రజల చిరకాల కోరిక ఆకాంక్షను నెరవేర్చాల్సినటువంటి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాంతానికి మోసం చేసిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అన్యాయం చేస్తే ప్రజలు గ్రామాల్లో తిరగనివ్వకుండా అడ్డుకుంటారని తెలిపారు. వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రం ప్రకటిస్తానని ఇచ్చిన హామీని వెంటలే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేదంటే చేర్యాల ప్రాంతం ఉద్యమం ఉగ్రరూపం కానుందని, చేర్యాల ప్రాంత భౌగోళిక పరిస్థితులను నేటి విద్యార్థి లోకానికి తెలియజేయడానికి చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూల్మిట్ట మండలాల ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలకు జేఏసీ బందుకు పిలుపునిస్తుందని ఈ బందులో అందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు.

## కార్యకర్తకు అండగా నిలిచిన తాజా, మాజీ ఎంపీపీ ఉల్లంపల్లి

**చేర్యాల (జనంసాక్షి) ఆగష్టు 07 :** చేర్యాల మండలంలోని నాగపురి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు మల్లిగారి మురళి అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న తాజా మాజీ ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ గురువారం పార్థివ దేహంపై పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం రూ. 10వేలు ఆర్థిక సాయం చేశారు. పార్టీ ఎల్లప్పుడు కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజ్ఞాపురం నరసింహులు, జీడాల నవీన్ కుమార్, బండకింది సత్యనారాయణ గౌడ్, ఉల్లంపల్లి రవి, తదితరులు పాల్గొన్నారు.



# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో చేనేత దినోత్సవం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా కేంద్రం సుభాష్ రోడ్ భక్త మార్కండేయ దేవాలయంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా నేతన్నలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ఎంతో ప్రసిద్ధి చెందిన నారాయణపేట చేనేతకు సరైన వసతులు లేక గుర్తింపు లేక వారికి అందాల్సిన ప్రభుత్వ పథకాలు అందక పోవడం వల్ల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర పనుల్లో చేరి ఆర్థికంగా మెరుగు పడడం కోసం కులవృత్తిని పక్కన పెట్టారనీ అన్నారు. కానీ నారాయణపేటలో ఇప్పటికీ కొన్ని కుటుంబాలు మగ్గంను నమ్ముకుని జీవిస్తున్నాయనీ లాభం తక్కువ ఉన్న ఆర్థికంగా వెనుకబడిన వృత్తిని వదిలి ఉండలేక అలాగే జీవనం సాగిస్తున్నారన్నారు.. మగ్గాలు సతికిన పడ్డాయి. అసలైన చేనేత కుటుంబాలు వృత్తిని వదిలి ఇతర పనులలో స్థిరపడ్డారు. రానురాను నేతన్న కుటుంబాలు మొత్తానికే కరువైపో తాయా అన్న అనుమామాన్ని వ్యక్తం చేశారు.. అందుకే నేతన్న అభివృద్ధి కోసం చేనేత కుటుంబాల అభివృద్ధి కోసం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసుకుని వారికి అండగా నిలబడతు మరింతగా ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తామని కమిటీ అధ్యక్షుడు డాక్టర్ క్యాతన్ రఘునాథ్ తెలిపారు. నేడు జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా పద్మశాలి కుల దైవం భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో స్వామిని దర్శించుకొని నేతన్నలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సంబరి శ్రీనివాస్, తాటి కృష్ణ,ప్రధాన కార్యదర్శి తిలక్తో పాటు కార్యవర్గసభ్యులు నీలి బాలరాజ్,గడ్డం నర్సిములు,తాటి నారాయణ,సర్గం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# రీజినల్ రింగ్ రోడ్ భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**




**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 7 (జనం సాక్షి)**
సంగారెడ్డి జిల్లా పరిధిలో నిర్మించబోయే రీజినల్ రింగ్ రోడ్ భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య గురువారం అధికారులను ఆదేశించారు. సంగారెడ్డి జిల్లా గిర్మాపూర్ నుంచి యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ వరకు. మొత్తం ఐదు ప్యాకేజీలుగా ఈ రహదారిని నిర్మించనున్నారు. దీని కోసం సంగారెడ్డి జిల్లా పరిధిలో భూమిని సేకరించాలని నిర్ణయించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, జిల్లా అధికారుల నుండి రీజినల్ రింగ్ రోడ్డు భూ సకరణ పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు న్యాయమైన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రీజినల్ రింగ్ రోడ్డు భూసేకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ మాధురి, ఆందోల్ ఆర్డీవో పాండు, గజ్వేల్ మేనేజర్ నేషనల్ హైవే అథారిటీ మేనేజర్ శ్రీహరి, ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సృజనాత్మక శక్తిని పెంచుకోవాలి

**- సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి**



**సిద్దిపేట బ్యూరో ఆగస్టు 7 (జనం సాక్షి)**
విద్యార్థులు తమకిష్టమైన రంగంలో సృజనాత్మక శక్తిని పెంపొందించుకోవాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి చెప్పారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా విద్యాశాఖ విద్యాశాఖ, జిల్లా జౌళి శాఖల సౌజన్యంతో విద్యార్థులకు జిల్లాస్థాయి వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా అయా పోటీలలో విజేతలైన విద్యార్థులకు గురువారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ హైమావతి బహుమతులు అందజేశారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. బక్రి చెప్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఎండిన సంకటి సిరి చందన(9వ తరగతి) వ్యాస రచనలో జిల్లా స్థాయి ప్రథమ బహుమతిని, దుగ్యాని చైతన్య (పదవ తరగతి) ఉపన్యాస పోటీలలో ద్వితీయ బహుమతి ని పొందారు. ఈ సందర్భంగా ఇది చెప్యాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దారం నాగేందర్ రెడ్డి, గైడ్ టీచర్ మామిడి పూర్ణచందర్ రావు సమక్షంలో బక్రి చెప్యాల విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు, బహుమతులను అందించారు. సందర్భంగా వారిని జిల్లా కలెక్టర్ అభినందించారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు అందని సరుకులు




**కొండాపూర్ఆగస్టు:7( జనం సాక్షి)**
గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను తొలగించాలంటూ పంచాయతీ కార్మికుల యూనియన్ మాహాసభలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి.సాయిలు అన్నారు. అనంతరం మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం అందించే సరుకులు, సబ్బులు, బెల్లం, సంవత్సరానికి రెండు జతలు బట్టలు, బూట్లు,నూనె,ప్రతి కార్మికుడికి 500 మంది చొప్పున ఒక కార్మికుడికి రూ.9,500 జీతం అందించవలసి ఉంటుందని తెలిపారు. సభలో పంచాయతీ కార్మికులతో చర్చిస్తుండగా వారికి వసతులు ఏమి అందడం లేదని, వచ్చే జీతం లో కూడా కొందరికి కోసమేరుపులాగా స్థానిక అధికారులు వెయ్యి రూపాయలు కట్ చేస్తున్నారని తమ దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. వెంటనే వారికి ఇవ్వాల్సిన సరుకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.వారికి జీతం తక్కువ అంటే అందులో పట్టుకొని ఇవ్వడం దుర్మార్గమ న్నారు. సంగారెడ్డి జిల్లా గ్రామపంచాయతీ యూని యన్ కార్యదర్శి దశరథ్, హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్మికుడికి ఈఎస్ఐపీఎఫ్, ఇన్సూరెన్స్ లు చేర్పించాలన్నారు. ఈ సమావేశంలో మండల నాయకులు కే.రాజయ్య, సంజీవులు, వెంకయ్య, విజేందర్,కృష్ణ, కమలమ్మ, సంతోష తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**మద్దూరు ఆగస్టు 7 (జనంసాక్షి)**

మద్దూర్ మండల పరిధిలోని రెనివట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాఖీ పండుగ సందర్భంగా విద్యార్థులు విద్యార్థినిలకు, విద్యార్థినిలు విద్యార్థులకు రాఖీలు కట్టుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు నాయక్ మాట్లాడుతూ రక్షా బంధన్ అనే కార్యక్రమం అనాదిగా వస్తున్న ఆచారం అని దానిని పాటించాలని, మనకు రాఖీ కట్టిన వారిని తోబుట్టువులగా చూసుకొని వారికి అన్నివేళలా అండగా ఉండాలని, మన సహచరులకు ఏ ఆపద వచ్చినా వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం వీరయ్య, బ్రహ్మయ్య, సాయి కుమార్, భాను ప్రకాష్, రాజేష్, సలాఉద్దీన్‌లు పాల్గొన్నారు.

### సింగారంలో రక్షాబంధన్ వేడుకలు



**నారాయణపేట ఆగస్ట్ 07 (జనం సాక్షి):**

నారాయణపేట మండలం, సింగారం గ్రామంలోని ఈశ్వర్ మందిర్ వద్ద గురువారం ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ధర్మ జాగరణ సమితి జిల్లా సభ్యులు సత్యనారాయణ హజరై మాట్లాడుతూ హిందువులు దైవభక్తి, దేశభక్తి కలిగివుండాలని, చిన్నారులకు దైవభక్తి, ఆధ్యాత్మిక విషయాల గురించి అవగాహన కల్పించాలని, మనందరం హిందూ ధర్మ పరిరక్షణకు పాటు పడాలని కోరారు. అనంతరం ఒకరికొకరు రక్షాలు కట్టుకుని రక్షాబంధన్ కార్యక్రమాన్ని జరుపుకున్నారు. అంతకు ముందు భరతమాత చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సిద్దప్ప, కొత్తకాపు గోపాల్ రెడ్డి, మాణిక్యప్ప గౌడ్, చంద్రకాంత్, తిమ్మారెడ్డి, భీంరెడ్డి, రమేష్, కృష్ణయ్య, కొంకల్ వెంకటప్ప, బొంబాయి నర్సింహులు, పుల్లక్ బస్సప్ప, బ్యాగరి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

### ముడుమాల పాఠశాలలో ఘనంగా రక్ష బంధన్ వేడుకలు

**కృష్ణ, ఆగస్టు 7 (జనం సాక్షి):**

కృష్ణ మండలం లోని ముడుమాల్ పాఠశాలలో గురువారం ఉదయం ప్రార్థన సమయంలో ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్ ఆధ్వర్యంలో సామూహిక రక్ష బంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విశ్వంలో ఎక్కడా లేని సంస్కృతి సంప్రదాయాల కు,ప్రేమానురాగాలకు,కుటుంబ విలువలకు మన భారత దేశం నిలయం అని అన్నారు. మన మాతృభూమి గొప్పదనం విద్యార్థులంతా చిన్నతనం నుండే తెలుసుకోని, ఆచరించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టకొని నేను నీకు రక్ష-నువ్వు నాకు రక్ష-మనమంతా దేశానికి రక్ష అని ప్రతిజ్ఞ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, ఉపాధ్యాయులు భారతి రవికుమార్,ఆస్మా నిషాత్, జ్యోతి, పాఠశాల సిబ్బంది యండి సోఫీ, శివమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.





### భాజపా మహిళా మోర్చా ఆధ్వర్యంలో రాఖీ పండుగ

**వనపర్తి టౌన్ ఆగస్టు 7 జనంసాక్షి :** వనపర్తి బిజెపి పార్టీ ఆఫీసులో స్టేట్ అధ్యక్షురాలు శిల్పారెడ్డి సైనికులకు రాఖీ కట్టాలని పిలుపునిచ్చారు. ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్విని రాధ ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సైనికులకు రాఖీ కట్టరు. అధ్యక్షురాలు మాట్లాడుతూ సైనికులు దేశానికి దేశ ప్రజలకు రక్షణగా ఉంటారని వారికి రాఖీలు కట్టడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ఉప కోశాధికారి జ్యోతి రమణ మాజీ కౌన్సిలర్ అలివేలమ్మ మాజీ మహిళా మోర్చా అధ్యక్షురాలు కల్పన ,పద్మమ్మ అధికార ప్రతినిధి సరోజ, ఆర్మీ అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి, ఏడుకొండలు ,తిరుపతయ్య, వెంకటస్వామి బిజెపి నాయకులు మధు , పెద్దిరాజు చాణిక్య, అంజి పాల్గొన్నారు.

### తపాస్ ఆధ్వర్యంలో ఘనంగా రక్షాబంధన్



**నంగునూరు, ఆగస్టు 7 (జనం సాక్షి)**

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) నంగునూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలల్లో గురువారం రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఆప్యాయంగా తమ తోబుట్టువులకు స్నేహితులకు రాఖీ కట్టి నీకు నేను రక్ష, నాకు నువ్వు రక్ష, మనిద్దరం దేశానికి రక్ష అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తపస్ సిద్ధిపేట జిల్లా ఉపాధ్యక్షులు గడీల శ్రీకాంత్ మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. తపస్ నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు పయ్యావుల జైపాల్ యాదవ్ మాట్లాడుతూ భారతదేశం పుణ్యభూమి అని, ఈ పుణ్యభూమిలో జన్మించడం పూర్వజన్మ సుకృతమని చెప్పారు. దేశ సమగ్రతను కాపాడడానికి మనందరం పాటుపడాలని ఆకాంక్షించారు. తపస్ నంగునూరు మండల శాఖ ప్రధాన కార్యదర్శి ముంద్రాతి రాములు మాట్లాడుతూ భారతదేశం సనాతన సంస్కృతి సాంప్రదాయాలకు ఆచార వ్యవహారాలకు నిలయమని, వాటిని మనందరం కాపాడుకోవాలని కోరారు. తపస్ నాయకులు అనుముల వీరేశం, కత్తుల రాంరెడ్డి, రాగుల వీరారెడ్డి, దుద్దెడ పరశురాములు, శ్రీనివాస్, చేర్యాల సతీష్, బొజ్జ చంద్రకాంత్, ధీకొండ గోవర్ధన్, పులగూర్ల రాజేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### చెట్లకు రాఖీ కట్టిన రాంపూర్ విద్యార్థులు

**చేర్యాల (జనంసాక్షి) ఆగష్టు 07 :**





అన్నా చెల్లెళ్ళ అనుబంధానికి ప్రతీకగా జరుపుకుంటున్న రాఖీ పండుగ సందర్భంగా మండలంలోని రాంపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో వినూత్న పద్ధతిలో 'మనం చెట్లకు రక్షణ-చెట్లు మనకు రక్షణ' అంటూ వృక్షాలకు పువ్వులతో అల్లిన రాఖిలను ఒకరికొకరు రాఖి కట్టి వినూత్న రీతిలో రాఖీ పండుగ నిర్వహించారు. చేర్యాల మండలంలోని రాంపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో హెచ్ఎం వేణు, ఉపాధ్యాయురాలు నందిని ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులు ఒకరికొకరు గులాబి పువ్వులతో అల్లిన రాఖీలను కట్టుకున్నారు. అనంతరం విద్యార్థులు రాఖీలను చెట్లకు కట్టి వృక్షో రక్షతి రక్షితః



అంటూ పాఠశాల ఆవరణలో చెట్లకు రాఖీ కట్టి ప్రతిజ్ఞ నిర్వహించి శుభాకాంక్షలు తెలుపుకొని మిఠాయిలు తినిపించుకున్నారు. అనంతరం మొక్కలు నాటి, వాటిని సంరక్షిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు.

### అక్క తమ్ముళ్ల, అన్నాచెల్లెల్ల ఆప్యాయతకు ప్రతీక రాఖి పౌర్ణమి
### - ప్రధానోపాధ్యాయులు మారేపల్లి శ్రీనివాసులు



**జడ్చర్ల ఆగస్టు 7 (జనంసాక్షి):** అక్క తమ్ముళ్ల, అన్నాచెల్లెళ్ల ప్రేమానురాగం, ఆప్యాయతకు ప్రతీకగా జరుపుకునే పండుగ రాఖీ పౌర్ణమి అని కోడుగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారేపల్లి శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని మండల పరిధిలోని కోడుగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాఖీ పండుగను ప్రధానోపాధ్యాయులు మారేపల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అక్క తమ్ముళ్లు, అన్నా చెల్లెళ్ల ప్రేమ, అనురాగం ఆప్యాయతకు ప్రతీకగా పండుగను విద్యార్థులు ఉత్సాహంగా నిర్వహించారు. బాలికలు, బాలురకు రాఖీలు కట్టి మధురమైన శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాలలో ప్రేమ, సౌభ్రాతృత్వ భావనను పెంపొందించేలా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి పండుగ సోదరి-సోదరుల మధ్య బంధాన్ని మరింత బలపరిచే పర్వదినమని, ఇటువంటి వేడుకలు విద్యార్థుల్లో నైతిక విలువలు, సంప్రదాయాలపై అవగాహన పెంచుతాయన్నారు. ఉపాధ్యాయులు షాహినా పర్వీన్, కృష్ణయ్య, అమరేందర్ రెడ్డి, స్లీవారెడ్డి, ఉమాదేవి, శశిధర్, అనసూయ, కరుణాకర్, శరణప్ప, గోవర్ధన్, శ్రీనివాస్ శెట్టి, ఆంజనేయులు, మల్లికార్జున లింగం, కృష్ణ అంజలి దేవి, తాహేర్, రవికుమార్, స్ఫూర్తి, లావణ్య పాల్గొన్నారు.

### ఆకట్టుకున్న విద్యార్థుల రక్షాబంధన్

**కృష్ణ, ఆగస్టు 7 (జనం సాక్షి):**



కృష్ణ మండలం ఖాన్ దొడ్డి, పరిషత్ ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులు నిర్వహించిన రక్షాబంధన్ వేడుక ఆకట్టుకుంది. మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు ఆహ్లాదకర వాతావరణంలో విద్యార్థులంతా రాఖీ పండుగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్ర మాట్లాడుతూ రక్షాబంధన్ కార్యక్రమం ద్వారా ప్రతి విద్యార్థి తమ తోటి స్నేహితులతో సఖ్యతగా మెలుగుతూ చదువులో ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకోవాలని ఈ రాఖీ పండుగను వారి మధ్య స్నేహాన్ని పెంపొందించేందుకు తోడ్పడుతుందని విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులంతా ఒకరికొకరు రాఖీ కట్టుకోవడం జరిగింది.,వేడుకలో ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్ర, ఉపాధ్యాయులు మోహన్,విద్యార్థులు పాల్గొన్నారు.



## సొంత ఇంటిని తలపించేలా పాఠశాలను నిలవాలి

**- మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ను తనిఖీ చేసిన కలెక్టర్**

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది రాకుండా.. అన్ని సౌకర్యాలు కల్పించి సొంత ఇంటిని తలపించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.గురువారం నారాయణపేట లోని మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ను జిల్లా కలెక్టర్ సందర్శించారు.మైనారిటీ గురుకుల పాఠశాలను సందర్శించిన కలెక్టర్ వంటగది,సరుకుల గదిని, విద్యార్థులు నిద్రించే గదులను తనిఖీ చేశారు. రిజిస్టర్లను పరిశీలించారు.ప్రభుత్వం ఇచ్చిన కామన్ డైట్ మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ఆదేశించారు.సీజనల్ వ్యాధుల నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.ఆరోగ్య పరమైన జాగ్రత్తలు ప్రతీ విద్యార్థి పాటించాలని అన్నారు. భోజనం చేస్తున్న ఉన్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడి విద్యార్థులను భోజనం ఎలా ఉంది స్నాక్స్ లో ఏం ఇస్తారు తదితర ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టి జిల్లా కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ అధికారి రషీద్, ప్రిన్సిపాల్ ఖాజా మెహబూబ్ విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా సీఎం సహాయ నిధి

**చారకొండ, ఆగస్టు 7 (జనంసాక్షి)**
మండల పరిధిలోని జూపల్లి గ్రామానికి చెందిన మాదుగుల హుస్సేన్, కదారి తిరుపతయ్య లకు సిఎంఆర్ఎఫ్ చెక్కు లను జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ పోలాది బాలరాజ్ అందజే శారు. ఈ సందర్భంగా జర్నల్ సెక్రెటరీ పోలాది బాలరాజ్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో మాదుగుల హుస్సేన్ మరియు



కదారి తిరుపతయ్య అనారోగ్యంతో చికిత్స పొందుతూ మరణించినందున వారి కుటుంబ సభ్యులకు కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి గారి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ 60 వేల రూపాయల చెక్కులు అందజేయడం జరిగిందని ఆయన అన్నారు.సీఎం రిలీఫ్ ఫండ్ ప్రతి పేద మధ్యతరగతి కుటుంబాలకు హాస్పిటల్ ఖర్చు నిమిత్తం ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవ్, శ్రీను, సైదులు, గిరి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## అనుమానిత ఇండ్లపై ఎక్సైజ్ అధికారులు సోదాలు

**నారాయణపేట ఆగస్టు 07 (జనం సాక్షి):**
నారాయణపేట మండలం లోని కోటకొండ గ్రామంలో ఎక్సైజ్ అధికారులు టీంతో నాటు సారా తయారు చేస్తున్నారని అనుమానిత ఇండ్లపై ఎక్సైజ్ ఎస్ఐ గురువయ్య, సోదాలు నిర్వహించారు.గ్రామంలోని అనుమానిత ఇండ్లలో నాటు సారాయి విక్రయిస్తున్నారని సమాచారంతో సోదాలు నిర్వహిస్తున్నామని ఎక్సైజ్ అధికారులు తెలిపారు.కిరాణ షాపులను తనిఖీ చేస్తూ తయారీదారులకు బెల్లం అమ్మకాలు జరుపవద్దని హెచ్చరించడం జరిగింది, నాటు సారాయి తయారీ, చేసినచో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు అన్నారు.



# ఉడుత - ఓ బుడుత గేయ సంపుటి పుస్తక ఆవిష్కరణ

**నంగునూరు, ఆగస్టు 7, (జనం సాక్షి)**
పెందోట వెంకటేశ్వర్లు రచించిన ఉడుత - ఓ బుడుత గేయ సంపుటి పుస్తకాన్ని గురువారం నంగునూరు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రామస్వామి గౌడ్ మాట్లాడుతూ వెంకటేశ్వర్లు ఉపాధ్యాయ వృత్తిలో ఉండి విద్యార్థులకు ప్రేరణ ఇచ్చే కవితలు, కథలు రాయడం చాలా అభినందించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా కవి వెంకటేశ్వర్లు పాఠశాల గ్రంథాలయానికి సుమారు 300 పైగా పుస్తకాలు ఉచితంగా అందచేశారు, ఈ సందర్భంగా ఆయనను పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానం చేశారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయుడు రవీందర్ రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.లిగట్ల మల్యాల ఉన్నత పాఠశాలకు 50 పుస్తకాల అందజేతలిసిద్దిపేట జిల్లా నంగునూరు



మండలంలోని గట్ల మల్యాల ఉన్నత పాఠశాలకు తెలుగు బాల సాహిత్యానికి సంబంధించిన 50 పుస్తకాలను నంగునూరు మండలం బద్దిపడగకు చెందిన బాల సాహితీవేత్త, తెలుగు పండితుడు పెందోట వెంకటేశ్వర్లు అందించారు. గురువారం గట్ల మల్యాల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేశ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఈ పుస్తకాలను పాఠశాలకు అందించారు. వివిధ పాఠశాలల్లో విద్యార్థులు రాసిన కథలతో పాటు, కవితలు, వ్యాసాలను సేకరించి పెందోట వెంకటేశ్వర్లు ప్రచురించారు. తను స్వయంగా రాసిన పుస్తకాలతో పాటు, సిద్దిపేటకు చెందిన బాల సాహితీవేత్తలు రాసిన పుస్తకాలు వీటిలో ఉన్నాయి. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులు కవితలు కథలు రాసి పంపిస్తే వాటిని సవరించి ప్రచురించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. సందర్భంగా తమ పాఠశాలకు బాల సాహిత్య పుస్తకాలను అందించినందుకు వెంకటేశ్వర్లును సన్మానించారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**- జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని**
**- తల్లిదండ్రులకు,స్కూల్ టీచర్స్ కు,మీ స్వగ్రామానికి మంచి పేరు తేవాలి**
**- రూ.40 వేల నగదు బహుమతుల ప్రదాత పందెం సుఖేందర్ రెడ్డి**

**రేవల్లి, ఆగస్టు 07 (జనంసాక్షి)**
విద్యార్థులు క్రమశిక్షణతో విద్య సభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వనపర్తి జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని అన్నారు. గోపాల్ పేట మండల కేంద్రం హైస్కూల్ లో విద్యార్థుల టాలెంట్ మరియు బహుమతుల సభను ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని, బహుమతుల దాత పందెం సుఖేందర్ రెడ్డి, ఎంఈఓ ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యా రు. హెడ్మాస్టర్ రాందేవ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రయోగాత్మకమైన విద్యను నేర్చుకున్నప్పుడే మేలు జరుగుతుందన్నారు. బహుమతుల ప్రదాత పందెం సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులకు ఆహ్లాదకరమైన ప్రాంతాల్లో నాణ్యమైన విద్యను నేర్చుకుంటున్న విద్యార్థులు తల్లి దండ్రులకు స్కూల్ ఉపాధ్యాయులకు, మీ స్వగ్రామానికి మంచి పేరు తీసుకరావాలని, ఎంత కష్టంగా ఉన్న ఇష్టంగా



చదువుతే భవిష్యత్తులో ఎదుగుతారని అన్నారు. అనంతరం ఏదుల, గోపాల్ పేట మండలం విద్యార్థులకు మండల స్థాయి 10వ తరగతి మ్యాథ్స్, ఇంగ్లీష్ టాలెంట్ టెస్ట్ బహుమతుల ప్రధానం చేశారు. మండల విద్యాధికారి ప్రభాకర్ మాట్లాడుతూ పందెం సుఖేందర్ వారి తాత గతంలో ఎద్దుల బంగారు రెడ్డి దాతగా నిలిచిపోయా రని ప్రస్తుతము వారి మనుమడు పందెం సుఖేందర్ రెడ్డి కూడా ఆనవాయితీగా దాత లక్షణాలు వచ్చాయని వారిని కొనియాడారు. బహుమతుల దాత పందెం సుఖేందర్రెడ్డిని ఎంఈఓ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు అలాగే జడ్జీలు కేశవులు, విష్ణువర్ధన్ టీచర్స్‌ను బహుమతుల దాత పందెం సుఖేందర్ రెడ్డి శాలువతో సన్మానించారు. ఏదుల, హెడ్మాస్టర్స్, టీచర్లు ఉన్నారు.

## చట్ట ప్రకారం పాటిస్తేనే మిల్లులకు అనుమతి

**అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. కీమ్యా నాయక్**





**వనపర్తి బ్యూరో ఆగస్టు 7 జనంసాక్షి**
చట్ట ప్రకారం అన్ని నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తేనే మిల్లులకు అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. కీమ్యా నాయక్ అన్నారు. గురువారం అదనపు కలె క్టర్ పెద్దమందడి మండలములో పర్యటిస్తూ మోజర్ల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న బాయిల్డ్ రాయిస్ మిల్లును పరిశీలించారు. మిల్లు స్థాపనకు అనుమతి మంజూరు చేసే ప్రక్రియలో భాగంగా, ఆయన మిల్లు యజమానులతో మాట్లాడి, అన్ని భద్రతా ప్రమాణాలు, ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ఆదేశించారు. అనంతరం పెద్దమందడి తహసీల్దార్ కార్యాల యాన్ని సందర్శించి, మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను, భూభారతి రెవెన్యూ సదస్సుల పురోగతిని సమీక్షించారు. భూభారతి రెవెన్యూ సదస్సుల పురోగతిపై అధికారులతో చర్చించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు సకాలంలో అందేలా చూడాలని ఆదేశించారు.

**రికార్డు రూమ్ పరిశీలన, సూచనలు:**
అనంతరం అదనపు కలెక్టర్ రికార్డు రూమ్‌ను సందర్శించి, అక్కడ ఉన్న రికార్డుల నిర్వహణను పరిశీలించారు. అన్ని రికార్డులను సక్రమంగా, భద్రంగా నిర్వహించాలని, రికార్డుల నిర్వహణలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పౌర సేవలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలతో మర్యాదపూర్వకం గా వ్యవహరించాలని, వారి సమస్యలను శ్రద్ధగా ఆలకించి, పరిష్కరించాలని అధికారులకు సూచిం చారు. ఆయన వెంట డీసీఎస్ఓ కాశీ విశ్వనాథ్, తహసిల్దార్ సరస్వతి తదితరులు ఉన్నారు.

## మహిళల హార్థిక అభివృద్ధికి కృషి చేస్తాం

**- జిల్లా ప్రాజెక్టు అధికారి**



**బిజినేపల్లి ఆగస్టు 7 (జనం సాక్షి)**
మహిళలు తమ కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందే దిశగా పనిచేస్తామని జిల్లా ప్రాజెక్టు అధికారి బాషా నాయక్ తెలిపారు. గురువారం బిజినేపల్లి మండలంలోని వెలుగు ఆఫీస్ ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం వివిధ ప్రధకాలను ప్రభుత్వం రూపొందిస్తుందని తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను బిజినేపల్లి మండలంలోని ఎనిమిది వందల ముప్పై సంఘాలకు 30 కోట్ల 50 లక్షల రూపాయలు రుణాలు ఇవ్వాల్సి ఉందని, అందులో భాగంగా ఇప్పటివరకు 49 సంఘాలకు గాను మూడు కోట్ల 56 లక్షల రూపాయల రుణాలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. అలాగే ప్రతి మహిళను సంఘంలో చేర్చుకునేందుకు ప్రోత్సహిస్తామ ని, అలాగే వృద్ధ మహిళలకు వికలాంగులను కూడా మహిళా సంఘాలలో ఉండే విధంగా చూసి వారి ఆర్థిక అభివృద్ధి కోసం తోడ్పాటు అందిస్తామని తెలిపారు. అంతేకాకుండా కౌమార దశలో ఉండే మహిళలు (12 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల) వరకు వారిని కూడా సంఘాలలో ఉండేటట్లు చేసి, వారికి కూడా ఆర్థిక స్వావలంబల కల్పిస్తామని అన్నారు. గ్రూపులో ఉండే మహిళా సంఘాల కుటుంబ సభ్యులకు కూడా చిరు వ్యాపారాలు చేసుకొనుటకు లోన్స్ ఇస్తామని తెలియజేశారు. అంతకు ముందు కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం ఈశ్వర్ ఉన్నారు.

# ఎరువులు ఎక్కువ ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు

**-వ్యవసాయ విస్తరణ అధికారి ఏవో,నరేందర్ -పంటలను ఎప్పటికప్పుడు పరిశీలన చేసుకోవాలి**





**మహమ్మదాబాద్/గండీడ్,ఆగస్టు 7 (జనంసాక్షి ):** మండల పరిధిలో మొకర్లాబాద్‌లో గ్రామంలో సహాయ వ్యవసాయ సంచాలకులు గురువారం ఓ రైతు పొలం దగ్గరకు వెళ్లివరి నాటుతున్న కూలీలను ఏ విధంగా వరి నాటుతున్నారో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులను అడిగి తెలుసుకున్నారు.క్షేత్ర స్థాయిలో వరినాట్లు,రైతులకు పంట సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏవో,నరేందర్,వ్యవసాయ విస్తరణ అధికారి నిఖిత,స్థానిక రైతులు పాల్గొన్నారు. రాంపాల్ మాట్లాడుతూ,వరినాట్ల సమయంలో కొనలు తుంచడం వల్ల కాండం తొలుచు పురుగు స్టెమ్ బోరర్ ఆశించే అవకాశం తగ్గుతుందని తెలిపారు.ముఖ్యంగా, బాగా పెరిగిన నారుమళ్లలో ఈ పురుగు ఎక్కువగా నష్టం కలిగిస్తుందని,కాబట్టి నాట్లు వేసే ముందు కొనలు తొలగించడం ఉత్తమమని సూచించారు.అలాగే పొలంలో అధికంగా యూరియా ఉపయోగించడం వల్ల పురుగులు,తెగుళ్లు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు. రైతులు సమతుల ఎరువుల వాడకంపై దృష్టి సారించాలని సలహా ఇచ్చారు.

-కాండం తొలుచు పురుగు నివారణ చర్యలు వరి పంట పిలక దశలో కాండం తొలుచు పురుగు నివారణకు రాంపాల్ కీలక సూచనలు అందించారు.ఎకరానికి కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు,కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జి 8కిలోలు,లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 0.4జి (4 కిలోలు పలుచగా నీటిని కట్టి వేయాలని సూచించారు.అలాగే,ఎకరానికి 3 లింగాకర్షక బుట్టలను అమర్చి, వారానికి ఒక బుట్టలో 25 లేదా అంతకంటే ఎక్కువ మగ రెక్కల పురుగులు చిక్కినట్లైతే,పురుగు మందులు పిచికారీ చేయాలని తెలిపారు.మాస్ ట్రాపింగ్ పద్ధతిలో ఎకరానికి 8.లింగాకర్షక బుట్టలను అమర్చడం ద్వారా ఈ పురుగును సమర్థవంతంగా నియంత్రించవచ్చని వివరించారు.

**ఎరువుల దుకాణాల తనిఖీ చేసిన వ్యవసాయ అధికారులు**

ఈసందర్భంగా,మహమ్మదాబాద్ మండలంలోని పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన రాంపాల్ డీలర్లకు కీలక సూచనలు జారీ చేశారు.అందరికీ ఎరువులు అందుబాటులో ఉంచాలని,స్టాక్ రిజిస్టర్లు,బిల్ బుక్‌లను పరిశీలించారు.నిరంతరం నిర్వహించాలని ఆదేశించారు.అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈకార్యక్రమం రైతులకు వరి సాగులో ఆధునిక పద్ధతులు,పురుగుల నివారణ చర్యలపై అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషించింది.రైతులు ఈసూచనలను పాటించడం ద్వారా పంట దిగుబడిని పెంచుకునేందుకు అవకాశం ఉంటుందని వ్యవసాయ అధికారులు ఏవో,నరేందర్,రాంపాల్ తెలిపారు.

# ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగురవేయాలి



**- బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ**

**వనపర్తి బ్యూరో ఆగస్టు 7 జనంసాక్షి**

హర్ ఘర్ తిరంగా యాత్ర లో భాగంగా, ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగురవేయాలని,వనపర్తి జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ అన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులుఎన్ రామచంద్ర రావు మార్గ నిర్దేశం మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో విభజన గాయాల స్మృతి దినం హర్ ఘర్ తిరంగా తిరంగా యాత్రలపై కార్యక్రమ జిల్లా కన్వీనర్ పెద్దిరాజు అధ్యక్షతన జిల్లాస్థాయి కార్యశాల నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా అభియాన్ లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొంటున్నారని పేద ధనిక చిన్న పెద్ద అన్న తేడా లేకుండా ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తున్నారని, ఇల్లు కాలనీలో సొసైటీలో ఒక ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగిరితే దాన్ని అనుసరించి అన్ని ఇళ్లపై త్రివర్ణ పతాకాలు ఎగరడం కనిపిస్తుందని ఘర్ ఘర్ తిరంగా అనేది మన త్రివర్ణ పతాక వైభవాన్ని ఇనుమడింపజేసే ఒక ప్రత్యేక పండుగగా మారిందని ఈ ఆనందోత్సాహాల్లో త్రివర్ణ పతాకం మనల్ని ఐక్యంగా కలిపి ఉంచుతుందని, తాజాగా జరిగిన మన్ కీ బాత్ లో నరేంద్ర మోదీ ప్రశంసించారని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దృఢమైన సంకల్పం నిర్ణయాత్మక నాయకత్వానికి సాయుధ దళాల ధైర్యసహాసాలు దేశ ప్రజల ఉమ్మడి ఆకాంక్షల తోడవడంతో ఆపరేషన్ సింధూర్ గొప్ప విజయం సాధించిందని, ప్రధాని మోదీ గారు పార్లమెంటులో ఇది భారతదేశం విజయోత్సవానికి ఆత్మగౌరవానికి సంబంధించిన సెషన్ ఉగ్రవాదుల ప్రధాన కార్యాలయాన్ని నేలమట్టం చేసినందుకు మన సింధూర్ శబదం నెరవేరినందుకు జరిపే విజయోత్సవ వేడుకలు భారత సాయుధ దళాల శౌర్య పరాక్రమాలకు సంబంధించినవి అని పేర్కొనడం జరిగిందని ప్రధానమంత్రి కేంద్ర మంత్రుల విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు.

తిరంగా అభియాన్ జిల్లా కన్వీనర్ పెద్దిరాజు మాట్లాడుతూ 7,8 తేదీలలో మండల స్థాయి కార్యశాల ఆగస్టు 9- 12 వరకు అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేస్తూ భద్రతా బలగాలను ప్రశంసిస్తూ పెద్ద ఎత్తున ఆగస్టు 12-14 వరకు స్వాతంత్ర పోరాట స్మారక చిహ్నాలు స్వాతంత్రంలో ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాలు యుద్ధ స్మారక చిహ్నాల స్వచ్ఛత పరిశుభ్రత, నివాళులు మాజీ సైనికుల అమరవీరుల మాతృభూమి సేవలో ప్రాణాలర్పించిన పోలీసు కుటుంబీకుల సన్మానం 13-15 వరకు అందరి ఇళ్ళు సంస్థల భవనాలపై పిల్లల చేత జెండా ఎగురవేయడం ఆగష్టు 15 భారతదేశం పాకిస్తాన్ విభజన గాయాల స్మృతి దినం సందర్భంగా జిల్లా మండల కేంద్రాల్లో బ్యానర్లు ప్రకార్డులతో మౌన ప్రదర్శనలు హాల్ మీటింగులు ఎగ్జిబిషన్లలో అన్ని స్థాయిల ప్రజాప్రతినిధుల క్రియాశీల భాగస్వామ్యంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

జిల్లాస్థాయి కార్యశాలలో జిల్లా అధ్యక్షులు డి నారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకట్ రెడ్డి కేతూరి బుద్దన్న అభియాన్ కన్వీనర్ పెద్దిరాజు మోర్చాల రాష్ట్ర నాయకులు జ్యోతి రమణ పి అలివేలమ్మ సహ కన్వీనర్లు కదిరే మధు బాసెట్టి శీను అశ్విని రాధా జిల్లా ఉపాధ్యక్షులు బి కుమారస్వామి సుమిత్రమ్మ విష్ణువర్ధన్ రెడ్డి అధికార ప్రతినిధులు తిరుమలేష్ మని వర్ధన్ సాగర్ గోర్ల బాబురావు కార్యదర్శి బోయిళ్ళ రామ్మోహన్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ మోర్చాల జిల్లా అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్ ఎండి ఖలీల్ గంధం ప్రవీణ్ వెంకట్రామిరెడ్డి కల్పన మండల అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ సంద వెంకటేష్ ముప్పూరి చెన్నయ్య బుచ్చిబాబు గౌడ్ తిరుపతి రెడ్డి బాలు నాయక్ విష్ణువర్ధన్ క్రాంతి నాయుడు నాగరాజు యాదవ్ సోషల్ మీడియా ఆనంద్ కార్యాలయ కార్యదర్శి అంజి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

**- బీజేపీ కృష్ణ, మాగనూర్ ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప**



**కృష్ణ, ఆగస్టు 7 (జనం సాక్షి):** మండలం చేగుంట గ్రామంలో బీజేపీ మహా జన సంపర్క్ అభియాన్ లో భాగంగా ఇంటింటికి బీజేపీ కార్యక్రమన్ని ప్రారంభించి మాట్లాడిన ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప గారు బీజేపీ 11 సంవత్సరాల కేంద్ర ప్రభుత్వ పాలనలో ప్రతి ఇంటికి మరుగుదొడ్డి, ఉజ్వల, సిలిండర్, గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద ప్రతి వ్యక్తికీ 6కేజీల ఉచిత బియ్యం, పుట్టిన ఆడబిడ్డ భారం కాకూడదని భేటీ బచావో భేటీ పడవో, అంగన్వాడీ లో చిన్నారులకు, కిశోర్ బాలికలకు గర్భినులకు పౌష్టిక ఆహారం అందించడం, రైతుల కు వ్యవసాయినికి సబ్సిడీ ఎరువులు, కిసాన్ సమ్మాన్ ద్వారా రైతుల ఖాతాలకు డబ్బులు జమచేయడం, ఉపాధి హామీ పథకం ద్వారా రోజు కూలి కింద ఉపాధి కల్పించడం గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధికి గ్రామ పంచాయతీలకు నేరుగా నిధులు ఇచ్చి రైతు వేదికలు, స్మశాన వాటికలు సీసీ రోడ్డు లు ఇలా అనేక కార్యక్రమం కేంద్రం ప్రభుత్వం ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ ఇస్తున్నారని బీజేపీ ని ఆదరించి స్థానిక ఎన్నికల్లో చేగుంట అభివృద్ధికి బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.

# విద్యార్థులు మాదకద్రవాలకు దూరంగా ఉండండి

**- ఎస్సై కేశవరావు**



**మల్దకల్ ఆగస్టు 7(జనంసాక్షి)**

మండల పరిధిలోనిపాల్వాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మహిళా శిశు సంక్షేమ శాఖ, వృద్ధుల శాఖ,ఆధ్వర్యంలో అవగాహన నిర్వహించారు.ఈ సందర్భంగాఎస్సై కేశవరావు,జిహెచ్ఎం నరసింహస్వామి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగంయువత నిర్వీర్యం అవుతుందని,ఇదివాడకం ద్వారా చిన్న వయసులోనే అనారోగ్య సమస్యలు కుటుంబం గురించి విచక్షణ కోల్పోవడం కుటుంబం చిన్నాభిన్నమవుతున్నాయని వారు తెలిపారు.గంజాయి వినియోగానికి హీరోయిన్, కొకైన్ ఆల్కజం వంటి మత్తుపదార్థాలు గుర్తించి తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో అవగాహన కల్పించి, మదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అన్నారు,డ్రగ్స్,కి నో చెప్పండి మీ జీవితాన్ని, మా దగ్గర వేలకు వ్యతిరేకంగా అందరూ అన్ని శాఖల సమన్వయతో ముందుకు సాగాలని ఎవరైనా మాదకద్రవ్యాలు వాడితే, 14446,100,1908,1098 నెంబర్ సంచారం ఇవ్వాలని తెలిపారు. పిల్లలందరూ చైల్డ్ మ్యారేజ్ చేయరాదని,స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో పెరగాలని తెలిపారు.పిల్లల హక్కులు ఎవరైనా ఇబ్బంది కలిగిస్తే 1098 కు కాల్ తెలియజేయలన్నారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ కృష్ణ,రాజు,చిట్టెమ్మ,సరోజ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన ఏపీఎంగా ఈశ్వర్

**బిజినేపల్లి ఆగస్టు 7 జనం సాక్షి**



బిజినేపల్లి మండలం నూతన ఏపీఎంగా ఈశ్వర్ పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన విజయ లింగాల మండలానికి బదిలీ కాగా, వెల్దండ మండలంలో పనిచేసిన ఈశ్వర్ బదిలీపై బిజినేపల్లి మండలానికి వచ్చినట్లు తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏపిఎం మాట్లాడుతూ బిజినేపల్లి మండలంలో ఉన్న స్వయం సహాయక గ్రూపులకు ఆర్థిక సోలంబన దిశగా పనిచేస్తానని ఆయన తెలిపారు.

# రైతు సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన

◆ రిజర్వాయర్ నీటితో రైతులు వృద్ధి చెందాలి ◆ జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

**కొమురవెల్లి( జనం సాక్షి )**
రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పనిచేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు.గురువారం తపాస్ పల్లి రిజర్వాయర్ లోని నీటిని పార్టీ కార్యకర్తలతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా కొమ్మూరి మాట్లాడుతూ ప్రజా పాలనలో సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నాడని తెలిపారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ సుస్థిర పాలన సాగిస్తున్నారని తెలిపారు. తపాస్ పల్లి అత్యంత ఎత్తు ప్రాంతంలో ఉందని కరువుతో అల్లాడుతున్న ఈ ప్రాంతానికి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే రిజర్వాయర్ నిర్మించిన సంగతిని గుర్తు చేశాడు. ప్రస్తుతం సరైన వర్షాలు లేకపోయినా ఈ ప్రాంత రైతులకు రిజర్వాయర్ నీటి విడుదల చేపట్టి రైతుల పంటలు ఎండిపో కుండా భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. ఈ రాష్ట్రంలో పదేళ్లపాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోనే కాంగ్రెస్ పాలన కొనసాగాలని ఆకాంక్షించారు. జనగామ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నానని, ఏ కష్టం వచ్చినా ఈ ప్రాంత ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి, చేర్యాల, మద్దూరు, దూల్మిట్ట, నర్మెట, బచ్చన్నపేట, మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.



## గ్రామస్తులకు తాగునీటిని అందించాలి : ఎంపీడీవో

**మానవపాడు,ఆగస్టు 7 (జనం సాక్షి )**
మానవపాడు మండల పరిధిలోని.. అమరవాయి గ్రామంలో ఏఈ ఇంట్రా, ఏఈ గ్రిడ్‌లను పిలిపించి గ్రామంలో గల త్రాగునీటి సమస్యను శుక్రవారం వరకు సమస్యను పరిష్కరించాలని సూచించడం జరిగిందని ఎంపీడీవో రాఘవ గురువారం తెలిపారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి బేస్మెంట్ వరకు కంప్లీట్ చేసుకున్న లబ్ధిదారులను పరిశీలించడం జరిగింది. మిగిలిన లబ్ధిదారులు అందరు కూడా తొందర్లోనే నిర్మాణాలు చేసుకునే విధంగా తగు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంట్రా ఏఈ రాఘవేందర్, గ్రిడ్ ఏఈ తేజ వర్ధన్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## నులి పురుగుల మందులు పంపిణీ చేయాలి

**మల్దకల్ ఆగస్టు 7(జనంసాక్షి)**
జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ఆగస్టు 11,18 తేదీలలో జరుగుతుందని మండల వైద్యాధి, కారిని డాక్టర్ స్వరూప రాణి తెలిపారు. గురువారం ఐసిడిఎస్ కార్యాలయంలో అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో విద్యార్థులకు ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది పంపిణీ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లకు,సిడిపిఓ హేమలత, అన్ని గవర్నమెంట్ ప్రైవేట్ స్కూల్ టీచర్లకు,హెడ్మాస్టర్ లకు, ప్రిన్సిపాల్ లకు ఎంఈఓ సురేష్ ,డాక్టర్ స్వరూపరాణి, సిహెచ్ఓవెంకటస్వామి అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరానికి అనూహ్యస్పందన

**న్యాల్ కల్, ఆగస్టు 07, (జనం సాక్షి) :**
మండలంలోని రేజింతల్ గ్రామంలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. "ఫాదరాఫ్ హౌజ్ ఫౌండేషన్" వారి ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య శిబిరానికి స్థానికులతో పాటు సమీప గ్రామాలకు చెందిన 300 గురు వైద్య శిబిరానికి హాజరయ్యారు. వైద్య శిబిరం టీం లీడర్ జంగా జయరాజు ఆధ్వర్యంలో వైద్యులు డాక్టర్ జితేందర్, డాక్టర్ స్వరూప, డాక్టర్ సమదుర్గ,సంపత్, తదితరులు వైద్య పరీక్షలు నిర్వహించారు. నిర్వహించిన శిబిరంలో హాజరైన రోగులకు ఉచితంగా ఎక్రే, ఈసీజీ, కంటి పరీక్షలు చేపట్టారు. అనంతరం 50 గురు కంటి చూపు తగ్గిన రోగులకు కంటి అద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిబ్బంది కుసుమ, స్వామి, తదితరులు పాల్గొన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, స్థానిక నేతలు శ్రీనివాస్ రెడ్డి, విజయ్ కుమార్, మోషప్ప, ఏసప్ప, మోహన్, సుందర్ రాజ్, గ్రామానికి చెందిన యువకులు, తదితరులు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు పత్రాల అందజేత



**వీపనగండ్ల, ఆగస్టు 8( జనం సాక్షి )**
వీపనగండ్ల మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలను మహిళా లబ్ధిదారులకు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పంపిణీ చేశారు.ఎంపీడీఓ శ్రీనివాసరావు,ఏఈ రాజు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ రమేష్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రొసీడింగ్ కాపీలు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ఇల్లు లేని ప్రతీ పేదవారికి ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు ప్రభుత్వం ఇస్తుంది అని వీపనగండ్ల మండల కేంద్రానికి 50 మందిని ఎంపిక చేసి 42 మంది మహిళా లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలను అందజేశామని అన్నారు. మిగతా 8 మంది లబ్ధిదారులకు తొందరలోనే ప్రొసీడింగ్ కాపీలను ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు.సంక్షేమ పథకాలు 50 మందికే పరిమితం కాకుండా విడతలవారీగా ఇండ్లు లేని ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లను తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలియజేశారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలు తీసుకున్న లబ్ధిదారులు సంతోష వ్యక్తం చేశారు.గత పాలకులు ప్రజలకు ఇల్లు ఇవ్వలేకపోయారన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మాకు ఇండ్ల తో పాటు రేషన్ కార్డులు, సన్న బియ్యం గృహ అవసరాలకు ఉచిత విద్యుత్ ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుమల రేవంత్ రెడ్డి,మంత్రి జూపల్లి కృష్ణారావులకు ఋణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నక్క విష్ణు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎస్. రవీందర్ రెడ్డి,కావలి మహేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య,మాజీ సర్పంచ్ గంగిరెడ్డి, బసవరాజ్ గౌడ్,వైయస్ వెంకటయ్య,సంగ్యం వెంకటయ్య,ముని గొండ గోపి,సుబ్రహ్మణ్య చారి, పాల్గొన్నారు.



## శతశాతం కళాశాలకు హాజరవ్వాలి

- జిల్లా ఇంటర్ ప్రత్యేక అధికారి ఎం.కిషన్

**న్యాల్ కల్, ఆగస్టు 7, (జనం సాక్షి) :** విద్యార్థినీలు క్రమం తప్పకుండా కళాశాలకు శత శాతం హాజరవ్వాలని, మెరుగైన ఫలితాలు సాధించాలని ఉమ్మడి మెదక్ జిల్లా ఇంటర్ ప్రత్యేక అధికారి ఎం.కిషన్ విద్యార్థినీలకు సూచించారు. మంగళవారం మండలంలోని హద్దునూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని న్యాల్ కల్ మండలంలో రెండు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ కళాశాలలకు హాజరు అవ్వాలని సూచించారు. కళాశాలలో నూతనంగా విద్యార్థినీల ప్రవేశాలు, పచ్చదనం, పరిశుభ్రత, పలు రికార్డుల పరిశీలన, పాఠ్యాంశాలపై బోధన, తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం కళాశాల బోధన, బోధనేతర సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేసి కళాశాల అభ్యున్నతికి తీసుకోవాల్సిన పలు అంశాలపై సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధికారి గోవింద్, కళాశాల ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ రెడ్డి, కళాశాల సిబ్బంది జగదీశ్వర్, సదాలక్ష్మి, రాజాసింగ్, అర్జున్, శ్రీనివాస్, స్వర్ణలత, యాదగిరి, సోనీ, సిద్దయ్య, కవిరాజు, తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుకు గురై పాడి గేదె మృతి



**నంగునూరు, ఆగస్టు 07 (జనం సాక్షి)**
పాము కాటుకు గురై పాడి గేదె మృతి చెందిన సంఘటన నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. అక్కెనపల్లి గ్రామానికి చెందిన సంద యాదగిరి తండ్రి మల్లయ్య అనే రైతు రోజు మాదిరిగానే తన పాడి గేదెను బుధవారం సాయంత్రం తన వ్యవసాయ పొలం వద్ద గల బర్రెల కొట్టంలో కట్టేసి ఇంటికి వెళ్ళాడు. గురువారం రోజున ఉదయం తన బర్రెల కొట్టంలో కట్టేసి ఉన్న పాడి గేదె మృత్యువాత పడి ఉంది. దీంతో సుమారు 90 వేల విలువ గల పాడి గేదె మృత్యువాత పడడంతో రైతు యాదగిరి రోదించాడు. తనను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.

## ఐజ ఇన్చార్జి తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన కే ధరణిషా..

**మానవపాడు, ఆగస్టు 7 (జనం సాక్షి )**
జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం.. ఐజ మండలం తహసిల్దార్ ఎన్ జ్యోతి ఆగస్టు 20 తేదీ వరకు వ్యక్తి గత సెలవులపై వెళ్ళింది.. ఈ సందర్భంగా ఆగస్టు 7 నుంచి ఈనెల 20వ తేదీ వరకు ఇన్చార్జి తహసిల్దార్ గా కే ధరణిషా బాధ్యతలు చేపడుతుందని అధికారులు తెలిపారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా నేరుగా తమను సంప్రదించాలని తాసిల్దార్ కోరారు. మధ్యవర్తుల్ని ఎవరిని సంప్రదించరాదని ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని ఇన్చార్జి తహసిల్దార్ కే ధరణిషా గురువారం అన్నారు.



గద్వాల చీరలే బహుమతిగా ఇచ్చి

# మన వారసత్వంను చాటాలి

- గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్





**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 7(జనం సాక్షి)**

చేనేతకు ప్రాధాన్యం ఇస్తూ,ప్రతి ఒక్కరూ గద్వాల చీరలే బహుమతిగా ఇచ్చి, మన సాంస్కృతిక వారసత్వం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు.

గురు వారం జిల్లా కేంద్రంలోని అనంత ఫంక్షన్ లో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమంలో భాగంగా గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వై.ఎస్.ఆర్. చౌక్ నుంచి అనంత ఫంక్షన్ హాల్ వరకు కలెక్టర్,ఎమ్మెల్యే,అధికారులు, చేనేత కార్మికులు, కళాకారులతో భారీ ర్యాలీ నిర్వహించారు. కొండ లక్ష్మణ్ బాపూజీకి ఈ సందర్భంగా నివాళులర్పించారు. చేనేత వస్త్రాలు ధరిస్తూ వారసత్వాన్ని కాపాడతామంటూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం విద్యార్థులు ఫ్యాషన్ షోలో చేనేత దుస్తులతో ఆకట్టుకున్నారు. జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ ప్రజలందరికీ చేనేత పట్ల అవగాహన పెంచాలన్నదే జాతీయ చేనేత దినోత్సవం వెనుక ఉద్దేశమని చెప్పారు. గద్వాల చేనేతకు 200 ఏళ్ల చరిత్ర ఉండి, కాటన్-సిల్క్ మేళవింపుతో తయా రయ్యే గద్వాల చీరలు దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందాయని తెలిపారు. నేతన్నకు చేయూతలో 6,000 మంది ఎంపికయ్యారని, అర్హులైన మరిన్ని పేర్లు



పంపిస్తే లబ్ధి కల్పిస్తామని తెలిపారు. చేనేత రుణ మాఫీలో 1,761 మందికి 12 కోట్లు రూపాయల మంజూరై, త్వరలో ఆమోదానికి పంపనున్నట్లు తెలిపారు. చేనేత పార్క్ ఏర్పాటుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎవరైనా ఇంటికి వచ్చినా, నేను ఏ వేడుకకైనా వెళ్లినా గద్వాల చీరలే బహుమతిగా ఇస్తానని, మనమందరం ఇదే చేస్తే గద్వాల చేనేతకు దేశవ్యాప్తంగా విశిష్ట గుర్తింపు లభిస్తుందని అన్నారు. గద్వాల చీరలను అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మింత్రా వంటి ఆన్‌లైన్ వేదికల ద్వారా ప్రపంచవ్యాప్తంగా విస్తరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహి ంచిన వీడియో కాన్ఫరెన్స్‌లో దేశవ్యాప్తంగా కేవలం రెండు రాష్ట్రాలు తెలంగాణ,మధ్యప్రదేశ్ లకు మాత్రమే ఎంపికవ్వడం, అందులో తెలం గాణ తరఫున గద్వాల చీరలకు ప్రాధాన్యత లభించడం హర్షించదగ విషయం అన్నారు.ప్రతి ఒక్కరు చేనేత వస్త్రాలను ధరిస్తూ ఆ రంగాన్ని ఆదుకోవాలని,అలా చేస్తే చేనేత కార్మికులకు గౌరవం, ఆదాయం రెండూ పెరుగుతాయన్నారు.

గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ గద్వాల చీరలు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. ఇవి భౌగోళిక గుర్తింపు పొందడం గద్వాల ప్రజల ఆత్మగౌరవానికి నిదర్శనమని తెలిపారు. గద్వాల చీరలు కాటన్ సీడ్ కు జిల్లా బ్రాండ్ గా నిలుస్తుందని తెలిపారు. గద్వాల చేనేత కార్మికులు అందరికీ గుర్తింపు వచ్చే విధంగా అధికారులు జియో ట్యాగింగ్ కొరకు అధికారులు కృషి చేయాలన్నారు. జియో ట్యాగింగ్ లభించిన వారికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయని తెలిపారు.చేనేత కార్మికులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ప్రతి ఒక్కరు చేనేత వస్త్రాలను కొనుగోలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆకర్షణీయ చేనేత వస్త్రాలను ధరించి విద్యార్థులు ఫ్యాషన్ షో నిర్వహించారు. ఫ్యాషన్ షోలో గెలుపొందిన వారికి నేతన్నలకు శాసనసభ్యులు మెమెంటోలు, ప్రశంస పత్రాలతో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో చేనేత, జౌళి సహాయ సంచాలకులు గోవిందయ్య, చేనేత సహకార సంఘం అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులు, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు ప్రభుత్వం అండ

**- జాతీయ చేనేత దినోత్సవం ర్యాలీ**

**- అదనపు కలెక్టర్ చంద్రశేఖర్**


**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 7( జనం సాక్షి)**




చేనేత కళాకారుల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని అదనపు కలెక్టర్ ( స్థానికసంస్థలు ) చంద్రశేఖర్ అన్నారు. గురువారం జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని చేనేత జౌళీ శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి ఐటిఐ కళాశాల నుండి కలెక్టరేట్ వరకు చేనేత కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన చేనేత కార్మికులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చేనేత కార్మికులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తమ వృత్తిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవడం ద్వారా చేనేత కల అంతరించిపోకుండా ఉంటుందన్నారు. జిల్లాలో అర్హత కలిగిన 31 మంది చేనేత కార్మికులు ఈ పథకానికి అర్హత పొందినట్లు తెలిపారు. ✓భుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని తామ వృత్తిలో ఇంకా మెరుగైన పద్ధతులు ఏమేమి చేస్తే చేనేత రంగం అభివృద్ధి చెందుతుందో సమగ్రంగా నివేదిక సమర్పిస్తే జిల్లా కలెక్టర్, జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహాల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆయా కార్యక్రమాలు అమలు చేయడానికి చర్యలు తీసుకోనున్నట్లు అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు చేనేత మరియు జౌళి శాఖ అధికారి వెంకట్రావు . హెచ్ డబ్ల్యు సి ఎస్ ప్రెసిడెంట్ వర్కల అశోక్, కృష్ణయ్య హెచ్ డబ్ల్యు సి ఎస్ డైరెక్టర్ వరలక్ష్మి, గిపేట నారాయణఖేడ్ చేనేత సహకార సంఘాల సభ్యులు సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

**చిన్న శంకరంపేట్ ఆగస్టు 07(జనం సాక్షి**

)శంకరంపేట్ మండలంలోని జంగరాయి గ్రామంలో ఆవుల వెంకటరెడ్డి కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మెదక్ ఎంపీ రఘునందనరావు సహాయంతో అందజేసిన బీజేపీ నాయకులు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పోగుల రాజు జిల్లా నాయకుడు సురేష్ గౌడ్ ఓబీసీ అధ్యక్షులు తాళ్ళ శివ శంకర్ గ్రామ బీజేపీ కార్యకర్తలు సంజీవరెడ్డి, పోతారాజు పోచయ్య, కుమార్, రాజు, ఎల్లం, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలను అతిక్రమిస్తే జైలు పాలే

**- జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హనుమంతు**

**న్యాల్ కల్, ఆగస్ట్ 7, (జనం సాక్షి) :**

చట్టాలను అతిక్రమించి శాంతి భద్రతలను విఘాతం కల్పిస్తే కఠినమైన చర్యలు, జైలు శిక్ష తప్పదని జహీరాబాద్ గ్రామీణ వలయాధికారి జక్కుల హనుమంతు హెచ్చరించారు. మండలంలోని హద్దునూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో స్థానిక ఎస్సై సుజిత్ తో కలసి గతంలో వివిధ నేరాలకు పాల్పడి కేసులు నమోదైన రౌడీ షీటర్లకు హెచ్చరించారు. రానున్న గణపతి ఉత్సవాలు, స్థానిక సంస్థల ఎన్నికలు, తదితర కార్యక్రమాలకు ఏ మాత్రం విఘాతం కలిగించిన.. ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం చట్టాలను గౌరవించి సత్ప్రవర్తనతో మెలగాలని సీఐ సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

**మల్దకల్ ఆగస్టు 7(జనంసాక్షి)**

జోగులంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని రైస్ మిల్లు వద్ద రోడ్డు ప్రమాదంలో ఒకరు గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. ఉలిగేపల్లి గ్రామానికి చెందిన గడ్డం బోయ తిమ్మప్ప మోటార్ సైకిల్ పై మల్దకల్ నుండి ఉలిగేపల్లి గ్రామానికి వస్తుండగా గద్వాల్ నుండి ఐజకు వెళుతున్న వ్యాగన్‌ఆర్ మోటార్ సైకిల్ ను ఢీకొట్టగా తిమ్మప్పకు తీవ్ర గాయాలై కాలు విరిగిపోయింది.చికిత్స నిమిత్తం గద్వాల ప్రభుత్వకు తరలించారు.పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కారు చెట్టుకు ఢీకొని ఇద్దరు మృతి

**శివ్వంపేట ఆగస్ట్ 7 జనంసాక్షి:**





కారు అదుపుతప్పి చెట్టుకు ఢీకొని ఇద్దరు అక్కడికక్కడనే మృతి చెందిన ఘటన శివ్వంపేట మండలం చిన్నగొట్టిముక్ల గ్రామ శివారు ప్రాంతం చాకరిమెట్ల సమీపంలో గురువారం జరిగింది. ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రమైన శివ్వంపేట గ్రామానికి చెందిన కొడకంచి బాలమణి, అలాగే నర్సాపూర్ మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన డ్రైవర్ ఆంజనేయులు కారులో శివ్వంపేట నుండి నర్సాపూర్ వైపు వెళుతుండగా చాకరిమెట్ల సమీపంలో మూలమలుపు వద్ద కారు అదుపుతప్పి చెట్టుకు బలంగా ఢీకొనడంతో బాలమణి, ఆంజనేయులులు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాద విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం శవాలను నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికీ తరలించారు. మృతుడు ఆంజనేయులు నర్సాపూర్ లో బోర్ వెల్స్ సబ్ ఏజెంటుగా పనిచేస్తున్నాడు. అతనికి భార్య మంజుల, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. మృతురాలు బాలమణికీ ముగ్గురు కుమారులు, ఇద్దరు కూతుర్లు, మనమండ్లు మనవరాళ్ళు ఉన్నారు. అంత్యక్రియాల్లో పాల్గొన్న ప్రముఖులు శివ్వంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ పెద్దమ్మ, మండల కాంగ్రెస్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ తల్లి, కొడకంచి బాలమణి రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన విషయం తెలుసుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసినీ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రగౌడ్, జిల్లా పరిషత్ మాజీ కోప్షన్ చైర్మన్ మన్సూర్, మాజీ జడ్పీటీసీ కమల పూల్ సింగ్, పైడి శ్రీధర్ గుప్తా, అశోక్ గౌడ్, మండల నాయకులు లక్ష్మి కాంతారావు, బండారి గంగాధర్ లతో పలు పార్టీ లకు చెందిన నాయకులు, కార్యకర్తలు హాజరై అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అంతకుముందు మృతురాలి కుటుంబ సభ్యుల్ని వారు పరామర్శించి, ఓదార్చారు.



## ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుక వెళ్లాడమే జర్నలిజం

**నూతన జిల్లా అధ్యక్షులు గా ఎంపికైన మాధవరావు ను సన్మానించిన బిజెపి నాయకులు**

**వనపర్తి జిల్లా బిజెపి అధ్యక్షుడు డి నారాయణ**

**వనపర్తి టౌన్ ఆగస్టు 7 జనంసాక్షి :** ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టి కి తీసుక వెళ్లాడమే జర్నలిజమని,వనపర్తి జిల్లా బిజెపి అధ్యక్షుడు డి నారాయణ అన్నారు. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు డి నారాయణ నాయకత్వంలో జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజెయు) వనపర్తి జిల్లా నూతన అధ్యక్షులుగా ఎంపికైన మాధవరావు సింధే, జిల్లా కోశాధికారి డి. మన్యం నియోజకవర్గ అధ్యక్షులు బెక్కరి విజయకుమార్, పట్టణ ఉపాధ్యక్షులు మహేష్ సింగ్ లను ప్రత్యేకంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఫోర్త్ పిల్లర్ గా అభివర్ణించే మీడియా జర్నలిస్టులు నిత్యం సమాజంలో జరిగే సామాజిక కార్యక్రమాలకు తమవంతుగా సహకార అందిస్తూ, అదే సమయం లో సమాజాన్ని ప్రభావితం చేసే చెడు అవినీతి వ్యవస్థలను ఎత్తిచూపుతూ కరోనా మహమ్మారి సమయంలో కూడా ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా సమాజ సేవ చేశారని,, అధికార ప్రతిపక్షాలకు ప్రజలకు మధ్య వారధిగా ఉండే పాత్రికేయ మిత్రులను నూతనంగా ఏర్పడిన జిల్లా కమిటీ బాధ్యులను భారతీయ జనతా పార్టీ తరపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ వారికి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి,మహిళా మోర్చాల రాష్ట్ర నాయకులు జ్యోతి రమణ, కదిరే మధు అలివేలమ్మ,జిల్లా నాయకులు భాశెట్టి శ్రీను కుమారస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి, సుమిత్రమ్మ పెద్దిరాజు రామ్మోహన్ బాబురావు ,,మనివర్ధన్ తిరుమలేష్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శిగా బృంగి బాలకిషన్




**జడ్చర్ల, ఆగస్టు 7 (జనంసాక్షి):** సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శిగా 2వ సారి బృంగి బాలకిషన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జడ్చర్ల పట్టణంలో నిర్వహించిన జిల్లా 23వ సభల ముగింపు సందర్భంగా బుధవారం సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా బృంగి బాలకిషన్, పరమేష్ గౌడ్, కొండపల్లి రాము, సురేష్, భాగీ కృష్ణయ్య, అల్వాల్ రెడ్డి, గోవర్ధన్, పద్మ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బాలకిషన్ మాట్లాడుతూ పట్టణంలో నిర్వహించిన సిపిఐ జిల్లా 23వ మహాసభల్లో ప్రజా సమస్యలపై తీర్మానాలు ఆమోదించడం జరిగిందని, అందులో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హోదా కల్పించాలని, పాలమూరు విశ్వవిద్యాలయానికి అనుబంధంగా అగ్రికల్చర్ కోర్సులను ప్రవేశపెట్టాలని, మాచర్ల టు గుంటూరు రైల్వే లైన్ వెంటనే కేంద్రంతో ఒప్పించి నిర్మాణం చేపట్టాలని, పరిశ్రమల్లో పనిచేస్తున్నటువంటి అన్ని రంగాల కార్మికులకు పనిగంటలను పెంచే 282 జీవోను వెంటనే ఉపసంహరించాలని అని తీర్మానం చేయడం జరిగిందని, తీర్మానాలను పరిష్కరించేందుకు సిపిఐ పార్టీ పోరాటాలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులే రక్ష : మహిళా మోర్చా

**పాపన్నపేట, ఆగస్టు 07 (జనంసాక్షి) :**
నేటి ఆధునిక సమాజ రక్షణలో పోలీస్ సిబ్బంది పాత్ర కీలకమని,భాజపా జిల్లా మహిళా మోర్చా నాయకురాలు పట్లోళ్ల మల్లిక వ్యాఖ్యానించారు. గురువారం మహిళా మోర్చా ఆధ్వర్యంలో పాపన్నపేట పోలీస్ సిబ్బందికి రాఖీలు కట్టి రక్షబంధన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.అనంతరం మిఠాయిలు వారికీ తినిపించారు. మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు సున్నం పద్మ, నాయకురాలు దివ్య, వడ్లశైలజ, మహేశ్వరి,సరిత,రేణుక,శ్యామ్మమ్మ, భాజపా నాయకులు పాల్గొన్నారు.



## బ్యాంక్ సేవలపై అవగాహన



**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 7(జనం సాక్షి)**
గద్వాల పట్టణంలోని ఎంఏఎల్‌డి ప్రభుత్వ డిగ్రి కళాశాల నందు గురువారం జనసురక్ష అవగాహన క్యాంపెన్ సమావేశము నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్(అంబుడ్స్ మెన్) ఎస్.సుబ్బయ్య హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్బీఐ సిజిఎం(అంబుడ్స్ మెన్) సుబ్బయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బ్యాంకుల ద్వారా అందిస్తున్న వివిధ పథకాలను ప్రజలు సద్వినియోగించుకోవాలని అన్నారు. అలాగే ప్రతి ఖాతాదారుడు తప్పకుండా మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్ నెట్ బ్యాంకింగ్ సేవలను ఉపయోగించుకోవాలని తెలిపారు. జన సురక్ష క్యాంపెన్‌లో భాగంగా ప్రతి ఖాతాదారుడు ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా, ప్రధానమంత్రి సురక్ష ,ఆటల పెన్షన్ యోజన వంటి పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం ఎల్డిఓ కిరణ్ మాట్లాడుతూ ప్రతిఒక్కరు కూడా సైబర్ నెరల పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కాలందర్ బాష, డిపార్ట్మెంట్ హెడ్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు బ్యాంకింగ్ సేవలపై అవగాహనతో భవిష్యత్ లక్ష్యాలను నిర్ణయించుకోవలని అన్నారు. ఎల్డిఓ చేతన్,ఎల్డియం శ్రీనివాసరావు,ఎస్ఎస్టి డైరెక్టర్ ఆంజనేయులు, బ్యాంక్ మేనేజర్ రామ మూర్తి,అధికారులు భరత్,డిస్టిక్ కోఆర్డినేటర్ శేఖర్,లక్ష్మణ రాజు, పరుష, ప్రతాప్, రామాంజనేయులు, ప్రకాష్,విరేష్ పాల్గొన్నారు.

## జడ్చర్లలో భారీ వర్షం..



**జడ్చర్ల, ఆగస్టు 7 (జనంసాక్షి):** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. 2 గంటల పాటు ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి మున్సిపాలిటీ పరిధిలోని లోతట్టు ప్రాంతాలు మొత్తం జలమయమయ్యాయి. సాయంత్రం వేళ కావడంతో స్కూలు విద్యార్థులు ఇంటికి చేరుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. ముఖ్యంగా నేతాజీ చౌరస్తా నుండి సిగ్నల్ గడ్డ రోడ్డు మొత్తం నీటి ప్రవాహంతో నిండిపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పద్మావతి కాలనీ ప్రధాన రోడ్డు పై నుండి వస్తున్న వరద ఉధృతికి అదే కాలనీలో ఉన్న పాఠశాల విద్యార్థులకు తమ ఇండ్లకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. లోతట్టు ప్రాంతాలైన పద్మావతి కాలనీ, వెంకటేశ్వర కాలనీ, రాజీవ్ నగర్, నల్లకుంటతో పాటు పలు లోతట్టు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మండల పరిధిలోని గైరాన్ తండాలో కురిసిన భారీ వర్షానికి తండాకు చెందిన తల్లిదండ్రులు లేని స్వప్న, చరణ్ ల ఇల్లు కూలిపోవడంతో ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. మున్సిపాలిటీ పరిధిలో వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి లోతట్టు ప్రాంతాలలో వర్షపు నీరు నిల్వకుండా తగు చర్యలు చేపట్టి పటిష్టమైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.



## పాఠశాలలకు నాణ్యమైన బియ్యం అందించాలి

**- యుఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు విద్యార్థి సంఘాల డిమాండ్**

**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 7 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా సంక్షేమ శాఖ హాస్టలకు ,పాఠశాలలకు నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలని జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్‌కు గురువారంవినతి పత్రం సమర్పించినట్లు యుఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. సంక్షేమ హాస్టల్ వార్డెన్స్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బియ్యం మళ్ళీ రిటన్ పంపి మళ్ళీ మంచి బియ్యం తీసుకొని రావడానికి వారికి ఎక్కువ శ్రమ కావడం జరుగుతుందనీ, వీటిని దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన బియ్యనీ ప్రతి పాఠశాల కు, సంక్షేమ హాస్టల్స్ పంపిణి చేయాలనీ కోరారు.జిల్లా పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ స్పందిస్తూ మా లీగల్ టీమ్ కు పంపి ఎక్కడితే నాణ్యమైన బియ్యం లేకపోతే కచ్చితంగా వాటిని మారుస్తాం అని అన్నారు, అలాగే ఎవరికైనా నాణ్యమైన బియ్యం రాకుంటే సమాచారం ఇస్తే వాటి స్థానంలో వేరే బియ్యం పంపిణి చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వామన్ పల్లి రంగస్వామి, పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు హాలింపాష, పివైఎల్ జిల్లా అధ్యక్షులు బిరెల్లి దానయ్య, ఐఎఫ్‌టి యు జిల్లా కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## అందోల్ పాఠశాలలో ఘణంగా రక్షాబంధన్



**జోగిపేట ఆగస్టు 7 (జనం సాక్షి) :** రక్షాబంధన్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని అందోల్ మండలం అందోల్ జిల్లా పరిషత్ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి దేవిదాస్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమం జరిగింది. ఇందులో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకొని నీవు నాకు రక్ష నేను నీకు రక్ష ఇద్దరం దేశానికి రక్ష అనుకుంటూ రాఖీలు కట్టుకు న్నారు. అందోల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి దేవిదాస్ ఉపాధ్యాయు లు నర్సింగ్, క్రిష్ణ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లి పాలే బిడ్డకు శ్రేయస్కరం



**అల్లాదుర్గం ఆగస్ట్ 7 (జనంసాక్షి)**
తల్లి పాలే బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని ఐసీడీఎస్ సూపర్ వైజర్ నాగమణి అన్నారు. మండల పరిధి లోని కాయిధం పల్లిలో గురువారం తల్లిపాల వారోత్సవాలలో గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగమణి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు వెంటనే తల్లి పాలు తాగించాలని సూచించారు. తల్లి పాలలో వ్యాధి నిరోధక శక్తి మెండుగా ఉంటుందని ఆమె తెలిపారు. ఎంపిడిఓ చంద్ర శేఖర్, సి ఎచ్ ఓ ,సుదర్శన్ , ఏఎన్ఎం తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల మాత్రల పంపిణీపై శిక్షణ




**నాగర్ కర్నూల్ ఆర్సీ, ఆగస్టు 7(జనంసాక్షి):**
జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు నాగర్ కర్నూల్ మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఉపాధ్యాయులకు నులిపురుగుల మాత్రలు పంపిణీ,జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈనెల 11న అరులైన ప్రతి విద్యార్థికి ఆల్బెండజోల్ మాత్రను వేసి నులిపురుగుల నివారణ తోడ్పాటు కావాలని పెద్దముద్దునూర్ ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ సృజన కోరారు. ప్రాథమిక పాఠశాల ప్రాథమిక ఉన్నత పాఠశాల హైస్కూల్ కళాశాల లోని ప్రతి విద్యార్థికి మాత్రను వేసే విధంగా ఉపాధ్యాయుల సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం కేసులో వ్యక్తికి జైలు శిక్ష

**ఊర్కొండ ఆగస్టు 7 (జనం సాక్షి)**
మరణానికి కారణమైన వ్యక్తికి జైలు శిక్ష తో పాటు జరిమానా పడిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ కృష్ణదేవ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. 2019 సంవత్సరంలో వాహన డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా డ్రైవింగ్ చేసి వ్యక్తి మరణానికి కారణమైన నల్లగొండ జిల్లా త్రిపురారం మండలం రగడప గ్రామ పరిధిలోని ఎస్లావత్ తండాకు చెందిన ఎస్లావత్ చరణ్ సింగ్ పై అప్పటి ఎస్ ఐ కృష్ణయ్య కేసు నమోదు చేశారు. కల్వకుర్తి కోర్టు గురువారం ప్రమాదానికి కారణమైన వ్యక్తి ఎస్లావత్ చరణ్ సింగ్ కు మూడు నెలల జైలు శిక్షతో పాటు వేయి రూపాయల జరిమాన విధిస్తూ కోర్టు తీర్పు వెల్లడించినట్లు తెలిపారు.